

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 17, ఫిబ్రవరి 2026


# కొలువుతీరిన కార్పొరేషన్ పాలకమండలి






- మేయర్ గా మూడ్ గణేష్
- డిప్యూటీ మేయర్ గా లలిత కుమారి
- చెరో రెండున్నరేళ్ల పాలన
- బిఆర్ఎస్ కార్పోరేటర్లు గైర్హాజర్
- ర్యాలీగా కార్పోరేషన్ కార్యాలయానికి సందడిగా మారిన ప్రాంగణం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పోరేషన్ తొలి పాలకవర్గ కొలువుతీరింది. మేయర్ మూడ్ గణేష్ (20వ డివిజన్) డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితకుమారి (8వ డివిజన్)లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. తొలూత ఆయా డివిజన్ల నుండి గెలుపొందిన వారితో కార్పోరేటర్లుగా జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎంపిక జరిగింది.

## ఉజే. ఈ.ఈ మెయిన్స్ లో కృష్ణవేణి ఐఐటీ , మెడికల్ అకాడమీ ప్రభంజనం



ఖమ్మం ఎడ్యుకేషన్ న్యూస్: ఐఐటీ జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఏ.శశిధర్ సాయి-99.91, ఇ. హర్షిత్ 99.79.వి.ఎస్ ఎస్ లక్ష్మీ99.72, ఏ . మోక్షితసాయి-99.68,జే.చరణ్ తేజ్-99.11, ఎం.వెంకటేశ్వర్లు - 99.01వంటి ఉత్తమ పర్సంటైల్ సాధించారు.జాతీయస్థాయి జే.ఈ.ఈ మెయిన్స్ పోటీ పరీక్షలో అత్య ధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులను కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాచవరపు కోటేశ్వరరావు యార్లగడ్డ వెంకటేశ్వర ప్రిన్సిపల్, గుర్రం రామచంద్రయ్య అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ ఏవో నిరంజన్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



















సూర్య

మంగళవారం17, ఫిబ్రవరి 2026

# పోషణ అభియాన్ అద్భుత పథకం

-రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి
-కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగనవాడి అధికారులతో సమీక్ష సమావేశం



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – మహిళా, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందుగల సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రం తెరవాలని, తెరిచిన వెంటనే టీచర్, హెల్పర్, లబ్ధిదారుల హాజరు కేంద్ర రాష్ట్ర స్థాయి అప్లికేషన్లు అయినటువంటి పోషణ ట్రాకర్, న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టంలో నమోదు చేయాలని తెలిపారు. వైద్యశాఖ సమన్వయంతో అతి తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం, తక్కువ బరువుతో ఉన్న పిల్లలను ప్రత్యేకంగా పర్యవేక్షించి వైద్యుల సూచనల మేరకు న్యూట్రిషన్ రీహబిటేషన్ సెంటర్కి పంపించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా అత్యాధునిక సాంకేతిక పరికారాలతో పిల్లల ఎత్తు, బరువులు చూసి సరైన సమయంలో సరైన పోషణ అందించాలని కోరారు. కిశోర బాలికల కోసం రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద “ఇందిరమ్మ అమృతం” పేరుతో 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల ఆడపిల్లలకు మిల్లెట్స్ తో కూడిన చిక్కిలు నెల నెల అందజేయడం జరుగుతుందని తద్వారా రక్తహీనత లోపం లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండడమే మన లక్ష్యం అన్నారు, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పౌష్టికాహార పంపిణీలో జాప్యం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎవరైనా గుత్తేదారులు పంపిణీ విషయంలో కానీ నాణ్యత విషయంలో గానీ అలసత్వం ప్రదర్శిస్తే బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ప్రతినెల షెడ్యూల్ ప్రకారం అంగనవాడి పర్యవేక్షకురాలు (సూపర్వైజర్) తమ సెక్టార్ యొక్క అంగన్వాడీ కేంద్రాల సందర్శించి రాష్ట్ర పోర్టల్ ఎం ఎం అంగనవాడిలో వివరాలను నింపాలని, పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార విలువలపై టీచర్లకు అవగాహన కల్పిస్తూ, పోషణ అభియాన్ పథకంలో భాగంగా తల్లుల కమిటీ, గ్రామస్తులు, గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సామూహిక వేడుకలు అయినటువంటి అక్షరాభ్యాసం, అన్నప్రాసన, శ్రీమంతాలు నిర్వహిస్తూ వారిలో మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తనదైన శైలిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాశ్వతంగా అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చే లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించేందుకు గాను పెరటి తోట పెంపకాలు (న్యూట్రి గార్డెన్స్) నిర్మించారని దీనిని ఆదర్శంగా తీసుకొని వివిధ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జే. స్వర్ణలత లెనీనా, జిల్లా సిడిపివోలు ప్రసన్న లక్ష్మి, జయలక్ష్మి, తార, అరుణ కుమారి, పద్మశ్రీ, చైతన్య, సలోమి, హేమ సత్య, జ్యోతి, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ పొనుగోటి సంపత్, జిల్లా కార్యాలయ సిబ్బంది హసీనా, భార్గవి, డి. సి .పి .ఓ హరికుమారి, చైల్డ్ లైన్ సందీప్, జిల్లా పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమోగిన శైవా క్షేత్రం

-స్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు
-చెన్నా రాయుడు సేవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి, ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో ఓం నమశ్శివాయ– హర హర మహాదేవ– శంభో శంకర అంటూ శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి. ఆదివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో శివరాత్రి జాతర కన్నుల పండుగ సాగాయి.వేలాదిగా తరలివచ్చిన భక్తులతో శైవా క్షేత్రం కిక్కిరిసింది.వేకువ జాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు కొంతమంది ఉపవాస దీక్ష చేపట్టి రాత్రంతా జాగారం చేసేందుకు సన్నద్ధం చేస్తున్నారు. స్వామివారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. హోమగుండంలో ఆవు నెయ్యి, సమిధలు సమర్పించారు. వారికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు . అనంతరం ఎస్పీ జాతర బందోబస్తు గురించి డిఎస్పి ఆదినారాయణతో చర్చించి, ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలపకుండా పకడ్బందీగా బందోబస్తు చేయాలన్నారు. స్వామివారిని కొత్తగూడెం ఓఎస్డి నరేందర్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు , తాటి వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రతి శివరాత్రి రోజు చెన్నా రాయుడు సేవ భక్తులు నిర్వహిస్తూ ఉంటారు, ఆ సేవలో తాటి వెంకటేశ్వర్లు, ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పాల్గొని సేవ చేశారు. అనంతరం వారు ఆలయ ప్రాంగణంలో జరిగే అన్న ప్రసాదా వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు . శివరాత్రిని పురస్కరించుకొని పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు మంచినీటి సదుపాయాన్ని శ్రీ సాయి నాగేంద్ర ఎరువుల షాప్ యజమాని జంగాల శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో రాత్రి జరిగే శివపార్వతుల కల్యాణానికి మండపాన్ని పచ్చిపూలు, మిలమిట్లు కొలిపే విద్యుత్ క్రాంతులతో సుందరంగా ఆలయ సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు..

# రెండవ వార్డు కౌన్సిలర్ గా దగ్గుమెల్లి మౌనిక ప్రమాణస్వీకారం

-పలువురు నాయకులుశుభాకాంక్షలు

అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ గా దగ్గుమెల్లి మౌనిక ప్రమాణ స్వీకారం చేశారుఅశ్వారావుపేట మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్గా దగ్గుమెల్లి మౌనిక ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపాలిటీ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు తదితరుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మౌనిక ప్రమాణస్వీకారం చేపట్టారు. ఆమె ఎన్నికల్లో స్థానిక ప్రజల సమర్థన పొంది విజయం సాధించారని, ఇది వార్డు అభివృద్ధికి మరింత బలం చేకూరుస్తుందని నాయకులు చెప్పారు.దగ్గుమెల్లి మౌనిక మాట్లాడుతూ, “రెండవ వార్డు ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తాను. అందరి సహకారంతో మున్సిపాలిటీని మరింత ముందుకు తీసుకెళ్తాం“ అని తెలిపారు. ఈ ఎన్నికల సందర్భంగా జూపల్లి దంపతుల విజయానికి శుభాకాంక్షలు తెలిపినట్లే, మౌనిక విజయాన్ని కూడా అందరూ అభినందించారు.




# నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపిన కాంగ్రెస్ కార్పొరేటర్

- నల్ల బ్యాడ్జి ధరించి ప్రమాణ స్వీకారం చేసిన “దుంపల“
- తొలి కార్పొరేషన్ కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం రోజున నిరసనలు




కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలోనే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపికైన దుంపల రాజేష్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ నిరసనలు తెలియజేశారు. సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్కు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు ఆహ్లాదకర వాతావరణంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో 26వ డివిజన్లొ ఎన్నికైన రాజేష్ చేసిన చర్యకు అందరు అవాక్కయ్యారు. తొలిసారిగా జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన కార్పొరేటర్లు ఎంతో ఉత్సాహంతో ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలోనే ఈ నిరసన తెలియజేయడం పై అవాక్కయ్యారు. కార్పొరేషన్ ఎన్నికల అధికారులతో పాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం, సిపిఐ, కాంగ్రెస్ జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ దుంపల రాజేష్ చేసిన చర్యలు అర్థం కాలేదు. కాంగ్రెస్ పార్టీ, సిపిఐ తో పొత్తు పెట్టుకోవడానికి నిరసిస్తూ దుంపల రాజేష్ నల్ల బ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాజేష్ చేసిన నిరసనకు సంబంధించి వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. కాంగ్రెస్ నాయకులు చేసిన చర్యలకు నిరసనగా మాత్రమే ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించానని ఆయన పేర్కొనడం గమనార్హం. ఏది ఏమైనా 26వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన దుంపల రాజేష్ నల్ల బ్యాడ్జి ధరించి ప్రమాణ స్వీకారం కూడా నిర్వహించారు. ఈ చర్య కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్పొరేటర్లు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీ తో పొత్తు పెట్టు కోవడం పై తనకు అభ్యంత్రం ఉందని ఆ చర్యకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ తో తనకు సంబందాలు లేవని స్పష్టం చేశారు. కార్పొరేషన్ సమావేశాల్లో తాను స్వతంత్రం గా పాల్గొంటానని తెలిపారు. కాగా దుంపల రాజేష్ చర్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

# వాసవీ క్లబ్ ఆద్వర్యంలో మజ్జిగ పంపిణీ

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్);**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా మణుగూరులోని కాకతీయుల కాలంనాటి శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మణుగూరు వాసవీ క్లబ్ ఆద్వర్యంలో ఆదివారం భక్తులకు ఉచిత మజ్జిగ, పులిహోర ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాపారస్తులు ఎస్ కె టి గ్రూప్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్ మాట్లాడుతూ...ప్రతీ ఏడాది మహాశివరాత్రి నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఈ ఏడాది కూడా పులిహోర ప్రసాదం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పై కార్యక్రమం నిర్వహించిన మణుగూరు వాసవీ క్లబ్ ప్రతినిధులను ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఐపీసీలు బండారు నర్సింహారావు,చిట్టూరి శేషబాబు,చిత్తలూరి రమేష్ బాబు, వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరి గౌరీ శంకర్, సెక్రటరీ సముద్రాల కిషోర్, మోహన్ రావు, సంకా శ్రీనివాసరావు, దోసపాటి ధర్మారావు, కంకటాల సాయి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం

-ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో అభివృద్ధి ఉరకలు వేయిస్తాం
-ఘనవిజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు
-పార్టీ శ్రేణులు, అభిమానుల శ్రమ అభినందనీయం
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా







కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పొరేషన్'కు తొలిసారి జరిగిన ఎన్నికల్లో సిపిఐకి ఘనవిజయాన్ని అందించిన ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మేయర్, కార్పొరేటర్ల పనితీరు ఉంటుందని, అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ తనవంతు పాత్ర పోషిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. సోమవారం జరిగిన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం అయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషి, ప్రేత్యేక శ్రద్ధతో కార్పొరేషన్'ను సాధించుకున్నామని, కేంద్రం నుంచి, రాష్ట్రము నుంచి అత్యధిక నిధులు రాబట్టి కార్పొరేషన్'ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందని, గెలుపు, ఓటమిల అంశాన్ని ఎన్నికలవరకే పరిమితం చేసి, పార్టీలకతీతంగా అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కూనంనేని సహకారంతో కార్పొరేషన్ అభివృద్ధిని ఉరకలు వేయిస్తామని తెలిపారు. కార్పొరేషన్ మేయర్ భాధ్యతను కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి చేపట్టడం గర్వించదగ్గ విషయమని, మరింత బాధ్యతతో పని చేస్తామన్నారు. కార్పొరేషన్ పరిధిలో 23 కార్పొరేటర్ స్తనాలు అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మేయరుగా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారికి, బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లకు అయన శుభాకాంక్షలు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల విజయంకోసం శ్రమించిన పార్టీ, ప్రజాసంఘాలు, అభిమానులకు అయన అభినందనలు తెలిపారు.

# మోడీది నిరంకుశ పాలన

-అన్యాయాలను ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తారా
-రాహుల్,రేణుకా చౌదరిలపై ఉల్లంఘన నోటీసులు వెనక్కి తీసుకోవాలి
-గురిజాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు మౌన ప్రదర్శన
-రాహుల్, రేణుకా చౌదరిలకు ఇచ్చిన ఉల్లంఘన నోటీసులుం వెనక్కి తీసుకోవాలి







మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిరంకుశ నిర్ణయాలకు నిరసనగా సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన నిర్వహించారు.ముందుగా రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయం నుండి నోటికి నల్ల రిబ్బన్లను ధరించి మౌన ప్రదర్శనగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం గోపి మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ, రేణుకా చౌదరిలపై జారీ చేసిన సభా ఉల్లంఘన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు.ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.రాహుల్ గాంధీ, రేణుకా చౌదరి వంటి సీనియర్ నాయకులపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని, ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని స్పష్టం చేశారు. అంబానీ, అదానీల జేబులో పెన్నులా మోడీ వ్యవహరిస్తున్నారన్నారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వరకు పోరాటం చేస్తామని, వెంటనే రాహుల్ గాంధీ, రేణుకా చౌదరిలపై ఉల్లంఘన నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ,ఎండి షబానా,కోరి శ్యామల,డేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి,లక్కీశెట్టి హేమలత సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, పింగళి మాధవరెడ్డి, వెంకటాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూపల్లి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆళ్ళ సత్తిబాబు

జూపల్లి రమేష్ బాబు విజయంలో కీలక పాత్ర పోషించిన ఆళ్ల సత్తిబాబు



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట మున్సిపాలిటీ చైర్మన్గా జూపల్లి శశికళమ్మ, వైస్ చైర్మన్ గా జూపల్లి రమేష్ బాబు ఎన్నికైన సందర్భంగా గుర్రాల చెరువు నాయకులు వాళ్ల సత్తిబాబు జూపల్లి దంపతులకు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఎన్నికల్లో జూపల్లి రమేష్ బాబు విజయానికి ఆళ్ల సత్తిబాబు కీలక పాత్ర పోషించారు. గుర్రాల చెరువు నాయకులు ఈ దంపతుల విజయాన్ని అభినందిస్తూ, మున్సిపాలిటీ అభివృద్ధికి ఈ ఎన్నికలు మైలురాయిగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆళ్ల సత్తిబాబు మాట్లాడుతూ ఈ విజయం మా ఊరి ప్రజల సమర్థనే. ముందుగా గుర్రాల చెరువు నాయకులకు ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు దంపతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# వ్యవసాయ పొలాలకు వెళ్లే దారికి మరమ్మత్తు



-పనులను ప్రారంభించిన సర్పంచ్ చంద్రబాబు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని గుండ్లరేవు గ్రామపంచాయతీ పరిధిలోని ఎలకలొడ్డు,గుండ్లరేవు గ్రామాల మధ్య వ్యవసాయ పొలాలకు వెళ్లే దారి మరమ్మత్తు పనులను గ్రామ సర్పంచ్ భూక్య చంద్రబాబు ప్రారంభించారు.గుండ్లరేవు గ్రామం నుంచి ఎలకలొడ్డు వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు మరమ్మత్తులకు గురైంది.వ్యవసాయ పనులకు వెళ్లే రైతాంగం,కూలీలు వెళ్లేందుకు గత కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు.రైతులు పడుతున్న అవస్థలను గుర్తించిన సర్పంచ్ చంద్రబాబు మండల అధికారులతో మాట్లాడి గ్రావెల్ తొలకం పనులను చేపట్టారు. సోమవారం గ్రావెల్ తొ రోడ్డు మారమ్మతు పనులు ప్రారంభించారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేయడం ద్వారా రైతులు ఏళ్లుగా పడుతున్న సమస్య పరిష్కారం అవుతుందని సర్పంచ్ చంద్రబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గిన్ని నరసింహారావు, రామనాథం, తుమ్మలపల్లి పుల్లయ్య,చీకటి నాగేశ్వరావు,భూక్య పెద్ద సేవ్యా,రవి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శివరాత్రి జాతర

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని ప్రముఖశైవక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న శివరాత్రి జాతర ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. హోమాలు, పూర్ణాహుతి, ఆలయ బలిహరణం, ధ్వజ అవరోహణము, త్రిశూల స్నానము, రథోత్సవం, పర్యంకోత్సవంతో ముగిశాయి. పూర్ణాహుతిలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు, మేనేజర్ పాకల వెంకటరమణ పాల్గొన్నారు. త్రిశూల స్నానంలో ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర ఉత్సవాలు విజయవంతం చేయడానికి సహాయ సహకారాలు అందించిన పలు శాఖల అధికారులు, సిబ్బంది, భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కొలువుతీరిన కార్పోరేషన్ పాలక మండలి



సిపిఐ కార్పొరేటర్ అడుసుమిల్లి సాయిబాబా మేయర్ గా మూడ్ గణేష్‌ను ప్రతిపాదించగా స్వతంత్ర కార్పొరేటర్ కంభంపాటి దుర్గాప్రసాద్ బలపరిచారు.డిప్యూటీ మేటర్గా సిరిపుర వులలిత కుమారిని కనుకుంట్ల శ్రీనివాస్ ప్రతిపాదించగా బోయిన విజయ్ కుమార్ బలపరిచారు.దీంతో మూడు రోజుల ఉత్కంఠతకు తో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**-చెరో రెండున్నరేళ్ల పాటు :**

అభ్యర్థుల నామినేషన్ల నాటి నుండి ఎన్నికల ఫలితాలు వెలువడి, పదవులు చేపట్టేంత వరకు తీవ్ర ఉత్కంఠ వాతావరణం కార్పొరేషన్ వ్యాప్తంగా నెలకొంది. ప్రధానంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలకు సీట్లు సమానంగా రాగా మేయర్ పీఠం ఎవరిని వరిస్తుందో అనే టెన్షన్ నెలకొంది.కాగా సిపిఐ, కాంగ్రెస్, అగ్రనాయకత్వం చర్చోపచర్చల అనంతరం ఐదేళ్ల పాలనను చెరో రెండున్నరేళ్ల పాటు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఒప్పందంలో భాగంగా తొలి రెండున్నరేళ్లు సిపిఐకు చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యూటీ మేయర్ గా పదువులు చేపట్టారు. మరో రెండున్నరేళు మేయర్ గా కాంగ్రెస్, డిప్యూటీ మేయర్ పదవిని సిపిఐ చేపట్టనుంది. దీంతో కొత్తగూడెం తొలి కార్పొరేషన్ పాలక మండలి కొలువుతీరింది. ఇందిలా ఉండగా బిఆర్ఎస్ నుండి గెలిచిన ఎనిమిది మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. కాగా వీరు మరోరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇరు పార్టీల అగ్రనాకత్వం ఒప్పందం ప్రకారం సమిష్టిగా కలిసి ముందుకు సాగేందుకు నిర్ణయించుకున్నారు. ఇందు కోసం ప్రమాణస్వీకారానికి ముందుగా ఓ హోటల్లో ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పల్లా వెంకటరెడ్డి, భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషాలు కార్పొరేటర్లతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జరిగిన ఒప్పందాన్ని వారికి వివరించి అదినాయకత్వం మాటే శిరోధార్యమని చెప్పి మేయర్, డిప్యూటీ మేయర్ పేర్లను ప్రకటించారు. అనంతరం ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో దారి పొడవునా సందడి వాతావరణం నెలకొంది. ర్యాలీలో అగ్రభాగాన కూనంనేని నిలవడంతో పెద్ద ఎత్తున అభివాదాలు, నినాదాలు మిన్నంటాయి.

**-సందడి నందడి :** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ సందడిగా మారింది. ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల బంధువులు, స్నేహితులు, అభిమానులు, సన్నిహితులతో ఆ ప్రాంగణం-జనసంద్రమైంది. ప్రామాణ స్వీకారం అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు బయటకు రాగా పెద్దపెట్టున నినానాదలు చేశారు. వారిని కులుసుకుని అభినందనలు తెలిపేందుకు ఎగబడ్డారు.



# అభివృద్ధి.... సంక్షేమం పట్ల ప్రజలకు అచ్చంచలమైన విశ్వాసం

– మధిర మున్సిపల్ ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేసిన హస్తం పార్టీ
– ఇది ప్రజా తీర్పుకుని దర్పనం
–కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార అనంతరం విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంఅందిస్తున్న పారదర్శక పాలన, అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం” అని ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ “కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లినా వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు” అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ.. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.



### 2047 విజన్.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. “మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్ మారుస్తాం” అని ధీమా వ్యక్తం చేశారు.


### ఉద్యోగాల కల్పనే లక్ష్యం

పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. “విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికి మున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం “ప్యూర్ – క్యూర్ 85” విధానంతో ముందుకు సాగుతున్నారన్నారు . మున్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడానికి మరియు పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్యూర్ క్యూర్ – రేర్” అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మధిర మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా గెల్చిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ పీఠం హస్తం కైవసం

–చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నిక
– ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించుకొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







ముని్సపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిప త్యాన్ని చాటుకుంది. పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు.

### ముందుగా అభినందనల వెల్లువ

అంతకుముందు, మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు.

### ప్రమాణ స్వీకారం.. ఎక్స్ అఫీషియో ఓటు



వైస్ చైర్మన్ కోనాదని కుమార్

ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు.

### అభివృద్ధికి బాటలు వేస్తాం: భట్టి

ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వైరా సూర్య ఆర్సి ;– –**



వైరా ఫిబ్రవరి 16న గొల్లనపహాడ్ గ్రామం లోని పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల గర్భకోష వ్యాధుల ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ ఆళ్ల వెంకట్రావు ఉప సర్పంచ్ వెంపటి రాధా , నాగేశ్వరావు అమరనేని మాధవరావు, చెరుకూరి రాజేంద్రప్రసాద్ వైరా మండలంలో వీరి ఆధ్వర్యంలో సోమవారం పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు సందర్భంగా మండల పశువైద్యాధికారి ఎం రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో సకాలంలో పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించడం వలన కలిగే లాభదాయక ఆదాయం, ఎక్కువ పాలు దిగుబడి, వాటికి వచ్చు గర్భకోశ వ్యాధుల గురించి సీజనల్ వచ్చు గాలికుంటు వ్యాధుల గురించి గ్రామంలోరైతులకు తగు జాగ్రత్తలు అవగాహన కల్పించడం, గ్రామంలో 25పశువులకు,10చూడి పరీక్షలు,20 దూడలకు మరియు120 గొర్రెలకు నత్తల నివారణ మందులు గర్భకోశ వ్యాధులకు నివారణకు మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వెటర్నరీ పేరాస్ట్ ఆఫ్ డాక్టర్ సురేష్,రాము గోపాల మిత్ర సూపర్వైజర్ ఎస్.కె అబ్దుల్ మీరా, గోపాల మిత్రులు ఎస్.కె కాసిం, ఈ ప్రభాకర్, డి శేషగిరి, ఎస్.కె సుభాని, వెంకయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారుల

# నేడు కేసీఆర్ పుట్టిన రోజు వేడుక..పోట్ల

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ సాదనకృతుడు,బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహిఒచేందుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆపార్టీ మండలాద్యక్షులు పోట్ల శ్రీనివాసరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండల కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం పోట్ల శ్రీనివాసరావు ప్రకటన చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకను కొనిజర్ల కేంద్రంలోని బోడపోతుల బాబు ఇంటి వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఈకార్యక్రమానికి పార్టీ జిల్లా,మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అటహాసంగా ప్రారంభమైన రెండు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
మహా శివరాత్రి సందర్భంగా జరుగుతున్న రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు రెండవ రోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 26 టీమ్స్ పాల్గొనగా 8 టీమ్స్ లీగ్ మ్యాచ్ లో కి అర్హత సాధించాయి.కాకినాడ ,కృష్ణ విజయవాడ,కొత్తగూడెం, ఖమ్మం,బారఖత్ గూడెం కల్లూరు ,నేతాజీ యూత్ నేరడ బయ్యారం టీమ్స్ హోరాహోరీగా మొదటి ప్రైజ్ కోసం తలపడుతున్నారు .క్రీడలు ను నేతాజీ యూత్ నిర్వాహకులు సర్పంచ్ నేతాజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు .

# సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎండి రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత

## - సత్తుపల్లి నూతన మున్సిపాలిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం



మున్సిపల్ చైర్మన్ ఎండి రిహానా బేగం



మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ గా ఎండి రెహానా బేగం కమల్ భాష , వైస్ చైర్మన్ గా బొంతు సుమలత వేణు ఎన్నికై సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. 23 వార్డుల్లో కాంగ్రెస్ 17, బీఆర్ఎస్ 6 సీట్లు గెలుచుకోగా, నూతన పాలకవర్గం అధికారికంగా బాధ్యతలు చేపట్టినారు. మొత్తం 23 వార్డులకుగాను జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 17 వార్డులు గెలుచుకోగా, బీఆర్ఎస్ పార్టీ 6 వార్డుల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లను హైదరాబాద్ క్యాంపుకు తరలించి, సోమవారం ఉదయం కఠిన భద్రత మధ్య మున్సిపల్



మున్సిపల్ పాలకవర్గం

కార్యాలయానికి తీసుకువచ్చి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్టీవో సమక్షంలో కార్యక్రమం జరిగింది. చైర్పర్సన్ పదవికి 22వ వార్డు నుంచి గెలుపొందిన ఎండి రెహానా బేగం కమల్ పాషా పేరు 4వ వార్డు కౌన్సిలర్ షేక్ మౌలాలి ప్రతిపాదించగా, 21వ వార్డు కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి బలపరిచారు. వైస్ చైర్పర్సన్ పదవికి 3వ వార్డు నుంచి గెలుపొందిన బొంతు సుమ లత వేణు పేరు 1వ వార్డు కౌన్సిలర్ మట్ట ప్రసాద్ ప్రతిపాదించగా, 8వ వార్డు కౌన్సిలర్ శరత్ చంద్ర బలపరిచారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు ఎండి రెహానా బేగాన్ని చైర్పర్సన్, బొంతు సుమలతను వైస్ చైర్పర్సన్ అధికారికంగా ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు.మహిళలకు ఇంతటి గొప్పటి అవకాశాన్ని కలిగించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ దంపతులకు పాలకవర్గ సభ్యులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా పోకబత్తిని అనిత

## - వైస్ చైర్మన్ గా తమ్మినేని నవీన్ 14వ వార్డు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డులకు గాను ఈ నెల 11న ఎన్నికలు నిర్వహించి 13న ఫలితాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 24 వార్డులు గెలుచుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. సీపీఐ -3, సీపీఎం-2, బీఆర్ఎస్-2, ఇండిపెండెంట్-1 స్థానాలను దక్కించుకున్నారు. సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం తంతు ఎన్నికల అబ్జర్వర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. చైర్మన్‌గా 23వ వార్డు నుంచి ఎన్నికైన పోకబత్తిని అనిత నామినేషన్ వేయగా 25వ వార్డు కౌన్సిలర్ కడవ నవీన్ ప్రతిపాధించారు. వైస్ చైర్మన్‌గా 14వ వార్డు కౌన్సిలర్ తమ్మినేని నవీన్ నామినేషన్ వేయగా 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వర్‌రావు ప్రతిపాధించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సింగిల్ నామినేషన్‌లు రావడంతో వీరి ఎన్నికను ఎకగ్రీవమైనట్లు అబ్జర్వర్ శ్రీనివాసరెడ్డి ప్రకటించి, వారితో అబ్జర్వర్ ప్రమాణస్వీకారం చేయించారు. కాగా మిగిలిన 30 మంది అభ్యర్థులు వార్డు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మొన్నటి వరకు మిత్రపక్షంగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి మూడు సీట్లు సాధించిన సీపీఐ పార్టీ కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు వారి మద్ధతును ప్రకటించారు."

# సింగరేణి గ్రామంలో బీసీ కాలనీ బేతస్థ మందిరంలో సేవకుల మీటింగ్, ప్రార్థనలు..

## -ప్రసంగీకులు.. ప్రసంగాలు..

## -లోకములో ఎలాగ నడవాలి..మనం ఎలా ప్రవర్తించాలి.

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి16ఊమండల కేంద్రంలోని సేవకుల మీటింగు బెతస్థా ప్రార్థన మందిరం బీసీ కాలనీ ప్రాంతానికి మన సహోదరులు అందరూ సోమవారం ముఖ్య ప్రసంగికులు బాలకృష్ణ సేవకుల ఉద్దేశించి ప్రసంగించారు. లోకములు ఎలాగ నడవాలి మనం ఎలా ప్రవర్తించాలి.అసలు సేవకులు అంటే ఏంటి సేవ చేసే భావము కలిగి ఇతరుల పట్ల గౌరవిస్తూ అధికారంగా నడవాలని ప్రజలందరి కొరకు ప్రార్థన చేయాలని దేశం మొత్తం క్షేమంగా ఉండాలని మనమందరము కుల మత భేదములు లేకుండా పెద్ద చిన్న అని తేడా లేకుండా అందరూ ప్రేమ కలిగి ఐక్యత కలిగి ఉండాలని నా యొక్క ప్రసంగం తెలియజేస్తున్నాను. ఏసుప్రభుల వారు చూపించిన ప్రేమ త్యాగం అమూల్యమైన రక్తము మన అందరి కొరకు చిందించాడు మనలను రక్తం ఇచ్చి కొనుక్కున్నాడు ఇలాంటి దేవుని కలిగి ఉన్నామంటే



మన ప్రవర్తన మన ఆలోచన ఇతరుల పట్ల ఎలా మెలగాలు మన ప్రభు మనకి నేర్పించాడు అదే బాటలో నడుద్దాం... ఇతరులకి సహాయ సహకారాలు అందిద్దాం పేదలను రోగులకు సాయం చేద్దాం సేవకులందరూ వ్యవస్థాపకులు తన్నీరు మధుసూదన్ రావు కారేపల్లి మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ కారేపల్లి మండల సెక్రెటరీ విలియం కేరి గౌరవ అధ్యక్షులు బాబురావు సుగుణ ప్రసాద్ బల్లెం సాల్మన్ రాజ్ శ్యాంసుందర్ ఉపేందర్ జాషువా లివిస్టన్ బాబురావు భక్త సింగ్ రాజు మోషే స్టీఫెన్ పాల్ సుదర్శన్ జకరయ్య త్యాగరాజ్ రిపోర్టర్ జాషువా తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా కోలాటం పోటీలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ దుర్గాదేవి మల్లేశ్వర స్వామి ప్రాంగణంలో సోమవారం రెండు రాష్ట్రాల స్థాయి కోలాటం పోటీల ను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ బలుసుపాటి జయరాజు, ఆలయ కమిటీ చైర్మన్, యన్నం పిచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ పెద్దమళ్ళ. మోహన్ రావు, పెద్ద గోపవరం సర్పంచ్ లక్కిరెడ్డి చిన్నమ్మ, చేతుల మీదగా ప్రారంభించారు. 20 టీములు పాల్గొన్నట్లు కమిటీ వారు తెలియజేశారు. కోలాటం పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు రేపు అందజేయనున్నట్లు కమిటీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు శీలం. అక్కిరెడ్డి, గూడూరు రమణారెడ్డి,ఆలయ అర్చకులు కాశావఝులనరసింహమూర్తి, అంకమ్మ తల్లి ఆలయ పూజారి వేమిరెడ్డి.వెంకటరెడ్డి,గ్రామ పెద్దలు ఎదురు.కృష్ణారెడ్డి, జంగా గురునాథ్ రెడ్డి,గూడూరు. సత్యనారాయణ రెడ్డి, బండి.సత్యనారాయణ,వేమిరెడ్డి. సుధాకర్ రెడ్డి.బాణాల. శ్రీనివాస రావు రావు.పెద్దమళ్ళ. రాంబాబు,నాగరాజు, వేమిరెడ్డి.సత్యనారాయణ రెడ్డి,కోలాట బృందం సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కన్ని మెమోరియల్ పెనుబల్లి క్రికెట్ టోర్నమెంట్

## - ఫైనల్ మ్యాచ్లో ఎవర్ గ్రీన్ ప్రాజెక్టు ఖమ్మం టీం ఘనవిజయం.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కనీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ తో విజయవంతంగా ముగిశాయి. కన్ని మెమోరియల్ పెనుబల్లి క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్లో ఎవర్గ్రీన్ ప్రాజెక్టు ఖమ్మం టీం విజయం సాధించి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. పెనుబల్లిలో నాలుగు రోజులు పాటు డే అండ్ నైట్ జరిగిన ఈ టోర్నమెంట్లో ఎవర్గ్రీన్ ప్రాజెక్టు ఖమ్మం టీం వర్సెస్ వినోద్ సెవెన్ తిరువూరు మధ్య ఉత్కంఠంగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఆరు ఓవర్లలో 63 పరుగుల లక్ష్యాన్ని 5.3 ఓవర్లలో రెండు వికెట్లు నష్టపోయి ఎవరి గ్రీన్ ప్రాజెక్టు ఖమ్మం టీ ఘనవిజయం సాధించింది. ఆర్ నవీన్ తేజ 34 పరుగులు చేసి మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు. మేనేజ్ ది సిరీస్ గా వినయ్ రాజ్, బెస్ట్ బ్యాట్స్మెన్ నితిన్



రెడ్డి, బెస్ట్ బౌలర్ గా రాజేష్ (మారుతి 11) ఎంపికయ్యారు. గ్రామ పెద్దలు కోటగిరి సుధాకర్ బాబు, పెనుబల్లి సర్పంచ్ బానోతు పాప, స్పాన్సర్స్ వంగ ముత్యాలు టెంట్ హౌస్ అండ్ క్యాటరింగ్ వారు విన్నర్ రన్నర్ జట్టులకు బహుమతులు ప్రధానం చేశారు.

# కొత్తగూడెం మేయర్ గణేష్ ను సన్మానించి సిపిఐ నాయకులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ నీ సోమవారం కొణిజర్ల మండల సిపిఐ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం నిర్వహించిన గణేష్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరై పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గణేష్ నీ శాలువాలు కప్పి అభినందించిన వారిలో మాజీ జడ్పీటిసి సిపిఐ రాష్ట్ర నాయకులు యర్ర బాబు,ఖమ్మం జిల్లా సమితి సభ్యులు సొసైటీ డైరెక్టర్ పాపగంటి సుదర్శన్,ఎఐటియుసి నాయకులు కొణిజర్ల మాజీ ఉప సర్పంచ్ గొడ్డుగొర్ల శ్రీను ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే
# ఫినిషింగ్ స్కూల్ ఎంప్లాయబిలిటీ కార్యక్రమం







ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో ఇన్ఫోసిస్ మరియు ఐ సి టి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో 15 రోజుల ఫినిషింగ్ స్కూల్ ఫర్ ఎంప్లాయబిలిటీ శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఐసీటీ అకాడమీ తెలంగాణ హెడ్ బి. గోపాల్ ప్రారంభించారు. కార్యక్రమం 16-02-2026 నుండి 05-03-2026 వరకు నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ ఐ సి టి అకాడమీ స్టేట్ హెడ్ బి. గోపాల్ మాట్లాడుతూ. ఈ శిక్షణా కార్యక్రమం చివరి సంవత్సరం విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిందని తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ టెక్నిక్స్, రిజ్యూమ్ తయారీ అంశాలపై నిపుణులచే సమగ్ర శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు.కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక మాట్లాడుతూ, విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, కార్పొరేట్ రంగంలో రాణించేలా తీర్చిదిద్దడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. జె. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలలో టెక్నికల్ మరియు ప్రొఫెషనల్ స్కిల్స్‌కు మంచి డిమాండ్ ఉందని, విద్యార్థులు సమగ్ర అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల జరిగిన కార్యక్రమం లో డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి దిశగా ఒక వారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ

-ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల







ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచే లక్ష్యంతో, హైదరాబాద్ లోని ఐటీ కర్వ్ సంస్థ సహకారంతో ఒక వారం రోజుల క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఒక వారం రోజుల క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం విద్యార్థినుల కెరీర్ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా నడుస్తుందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి శిక్షణలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేస్తాయని ,విద్యార్థినులు శిక్షణలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి భవిష్యత్ వృత్తి జీవితంలో మేలుకలిగిస్తాయని ఇటువంటి పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధాన కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించనున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ సి ఆర్ టి సెషన్లు మా విద్యార్థినుల కెరీర్ ప్రయాణంలో ఒక కీలక మలుపుగా నిలుస్తాయని, ఈ శిక్షణ ద్వారా అప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్లు, టెక్నికల్ ఒ హెచ్ఆర్ ఇంటర్వ్యూ పద్ధతులు, రెజ్యూమ్ తయారీ, అలాగే కెరీర్ ప్లానింగ్ వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి సెషన్ ఇంటరాక్టివ్‌గా సాగి, విద్యార్థినులు చురుకుగా పాల్గొనేలా రూపొందించబడిందని ,ప్రత్యేకంగా, విద్యార్థినుల్లో దాగి ఉన్న భయం, సందేహాలను తొలగిస్తూ వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ సెషన్ యొక్క ముఖ్య లక్ష్యమని, శిక్షణ అనంతరం విద్యార్థినుల కమ్యూనికేషన్‌లో, ఆలోచనా విధానంలో, సమస్యలను ఎదుర్కొనే తీరులో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, ఈ సెషన్లు కేవలం ఉద్యోగ సాధనకే పరిమితం కాకుండా, విద్యార్థినులను విజయవంతమైన ప్రొఫెషనల్స్‌గా, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తాయని, పరిశ్రమ--విద్యా అనుసంధానంతో ఇలాంటి నాణ్యమైన శిక్షణ కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రతి విద్యార్థిని తన కలలను నిజం చేసుకునేలా చేయడమే మా నిరంతర ప్రయత్నమని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ కర్వ్ ఫౌండర్ శరణ్యారామ్ మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ విద్యార్థుల కెరీర్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం అకడమిక్ విజ్ఞానం మాత్రమే సరిపోదని, పరిశ్రమలకు అవసరమైన అప్టిట్యూడ్, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ కూడా తప్పనిసరిగా ఉండాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ బలాలు, బలహీనతలను గుర్తించి, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో మెరుగుపడతారని చెప్పారు. మాక్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్స్, ఇంటర్వ్యూ ప్రాక్టీస్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఇది కేవలం ఉద్యోగం పొందడానికే కాకుండా, దీర్ఘకాలిక కెరీర్ నిర్మాణానికి బలమైన పునాదిగా ఉపయోగపడుతుందని, టీమ్‌వర్క్, లీడర్‌షిప్, పాజిటివ్ అటిట్యూడ్ వంటి గుణాలు విద్యార్థులను భవిష్యత్తులో విజయవంతులుగా నిలబెడతాయని అన్నారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ అకాడమిక్ డైరెక్టర్ మాట్లాడుతూ, ప్రాయోగిక పరిజ్ఞానం మరియు నైపుణ్యాభివృద్ధి ద్వారా విద్యార్థినులు పోటీ ప్రపంచంలో నిలబడగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మరియు ఫైనల్ ఇయర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# దుబ్బతండా గ్రామానికి చెందిన మలోత్ సుశీల మృతి గ్రామ సర్పంచు నివాళ్ళు...

-మృతి చెందిన వ్యక్తి, కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం..సర్పంచ్ ఆంగోతం మాత్రం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణిటకారేపల్లి ఫిబ్రవర16ఊమండల పరిధిలోని దుబ్బతండా గ్రామానికి చెందిన మలోత్ సుశీల నిన్న ఆదివారం హఠాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ గ్రామస్తులు పూలమాలవేసి నివాళులు అర్పించారు, దుబ్బతండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఆంగోత్ మత్రు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండండి నేనున్నానని ధైర్యం నింపాడు. ఈ సందరభంగా సర్పంచ్ ఆంగోత్ మత్రు మాట్లాడుతూ..గ్రామ ప్రజల సంక్షేమం తన ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. గ్రామంలో ఎవరికి అయినా ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు గ్రామపంచాయతీ తరపున తాను ముందుండి సహాయం చేస్తానని చెప్పారు. మలోత్ సుశీల మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ,తన వంతు సహాయంగా రూ. 5,000(ఐదు వేల రూపాయలు) అందజేశారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామ ప్రజల పట్ల ఆయన చూపుతున్న సేవాభావం,బాధ్యతాయుత వైఖరి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు హరి, రమేష్, చినేష్, పార్వతి, శ్రీను, శ్రీరాములు, సాములు, లచ్చిరం, విజయ్, సుశీల, రవి, బాబూరావు, బిచ్చు, కొటేష్, భవుసింగ్, నందు తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను ఆర్జెడి ఆకస్మిక తనిఖీ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
ఐసిడిఎస్ వరంగల్ రీజినల్ డైరెక్టర్ బి. ఝాన్సీ లక్ష్మీబాయి పెనుబల్లి లోని అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ వెళ్తూ పెనుబల్లి మండలంలోని పెనుబల్లి నాలుగు, ఉప్పల చిలక అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడి పిల్లలతో ముచ్చటించారు. ఆరోగ్యలక్ష్మి భోజనం మెను పరిశీలించారు. పిల్లలు వయసుకు తగిన విధంగా ఎత్తు బరువులు పరిశీలించారు. కేంద్రంలో ఉన్న టీవీలో వస్తున్న దృశ్యాలను పిల్లలకు వివరించారు. దీని ప్రకారం ఈ రికార్డు చేసేది. యాప్ ల ప్రకారం రికార్డులు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. జేఎల్ఎంఎస్ సి కమిటీ నూతన సర్పంచి తో ఏర్పాటు చేయడంతో ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రాజెక్ట్ అధికారి నిర్మల జ్యోతి, పెనుబల్లి సర్కిల్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు ఎం కృష్ణకుమారి, సుజాత పాల్గొన్నారు.



# కళ్యాణం.. కమనీయం...

-శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ జాతరలో కనుల పండగ స్వామి కళ్యాణం...

-పట్టు వస్త్రాలు సమర్పించి, కన్యాదాతగా వ్యవహరించిన మారగాని...

-శివనామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**





కాకతీయ కాలంనాటి నుండి సమస్త ప్రజలకు ఇలవేల్పుగా ఉండి, సమస్త కోర్కెలకు తీరుస్తున్నటువంటి మృత్యుంజయ ఆలయంగా పేరుగాంచిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు లో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించడం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి వరకు సాగిన కళ్యాణ మహోత్సవంలో ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం మొత్తం శివనామస్మరణతో మారుమోగింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలుతో పాటు మంత్రపుష్పం, యజ్ఞాతి కార్యక్రమాలు, పల్లకి సేవలు నిర్వహించగా ఆలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం అట్టహాసంగా కొనసాగింది. స్వామివారి కళ్యాణంలో ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి కన్యాదాతగా వ్యవహరించారు. ఆయనతోపాటు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం తరఫున ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, కబ్ ఇనిస్ట్యూట్ అధినేత కల్లోజు వెంకటేష్, శివాలయ చైర్మన్ తలంబ్రాలను సమర్పించారు.. వేద పండతుల మంత్రోఛ్ఛారణల నడుమ రమణీయంగా సాగిన కళ్యాణ ఘట్టాన్ని కనులారా తిలకించేందుకు గ్రామ ప్రజలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి ప్రజలు భక్తులు తరలి వచ్చారు. కళ్యాణ మహోత్సవం అనంతరం జరిగే స్వామివారి అభిషేకంలో పాల్గొనేందుకు, తిలకించేందుకు భక్తులు పోటెత్తి స్వామివారిని దర్శించుకున్నారు.

# ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక వాయిదా

– తొలి రోజు పదవి ప్రమాణం చేసిన ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు,– మంగళవారం వారానికి వాయిదా వేసిన కొత్తగూడెం ఆర్డిఓ మధు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**






ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య, 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి, 19 వ వార్డు కౌన్సిలర్ పింగళి అనూహ్య లు మాత్రమే సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. కొత్తగూడెం ఆర్డిఓ మధు ఈ ముగ్గురిచే ప్రమాణ పత్రాన్ని చదివించారు. ఉదయం 11:30 గంటల నుండి 12:30 గంటల వరకు ప్రమాణ స్వీకారం జరగవలసి ఉండగా టిఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్లు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు వేచి ఉన్నప్పటికీ కాంగ్రెస్, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు రాకపోయేసరికి ఆర్డిఓ మధు మంగళవారానికి వాయిదా వేశారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 గంటల నుండి 12:30 గంటల వరకు ప్రమాణస్వీకారం, అనంతరం 12:30 నుండి 1:30 వరకు చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక కార్యక్రమం జరగవలసి ఉన్నది. అయితే గెలుపొందిన మొత్తం 24 మంది కౌన్సిలర్లలో ముగ్గురు మాత్రమే హాజరై మిగతా 19 మంది హాడిజరుకాకపోవడంతో మంగళవారానికి వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సపవత్ గణేష్,తహసీల్దార్ రవి,డి.ఈ మురళి,ఆర్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా డీజిల్ ను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వేగవరం గ్రామం నుండి ఖమ్మం జిల్లా వి ఎం బంజరుకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా సుమారు 600 లీటర్ల డీజిల్ ను ఎర్టిగా కారు పై తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని సంబంధిత సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు స్థానిక ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఆయన తెలియజేస్తూ మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమాన స్పదంగా వెళుతున్న కారును ఆపి తనిఖీ చేయగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న డీజిల్ ను గుర్తించి డీజిల్ ను కారును స్వాధీనపరచుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# వైరాను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా బాధ్యత నాదే

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**వైరా సూర్య ఆర్ సి:--**



వైరా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మోడల్ మున్సిపాలిటీగా తీర్చే బాధ్యత తనదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు వైరా మున్సిపాలిటీలో మొదటి మహిళా చైర్మన్ గా కాపా చంద్రకళ ఎన్నికైన వెంటనే వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆమె మధిర వెళ్లారు అక్కడ ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క చంద్రకళకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు అందుకు ప్రతిగా ఆమె ఉపముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత తనదైనని స్పష్టం చేశారు మున్సిపాలిటీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తన నెరవేరుస్తానని చెప్పారు వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఓటర్లకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఖమ్మం జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా సేవలందిస్తున్న డాక్టర్ కాపముల్లో కృష్ణ చంద్రకళ దంపతులను రాజకీయంగా కూడా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ 20వ వార్డు కౌన్సిలర్ వుండ్రుష వరలక్ష్మి శ్యాంబాబు నాలుగో వార్డ్ కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి లగడపాటి ప్రభాకర్ రావు లగడపాటి లక్ష్మీ రాజ్యం శీలం చంద్రశేఖర్ రెడ్డి వీరశెట్టి సీతారాములు తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి గ్రామంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి16 ఊమండల కేంద్ర ంలోని లంబాడి సంక్షేమ సంస్కృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో బంజారా గిరి జనుల ఆరాధ్య దైవం సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.సింగరేణి మండల కేంద్రంలోని చేలోతు రాములు ఇంటి దగ్గర..లంబాడి సంక్షేమ సంస్కృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమ వారం మండల కేంద్రంలో బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సర్పంచ్ మేదరి టోనీ,ఎస్ఐ బైరు గోపి, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు,మాజీ సొసైటీ సభ్యుడు అడ్డగోడ ఐలయ్య, కేలోత్ రాములుతో పాటు పలువురు సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# భాగ్యనగర్ తండాలో 287 జయంతి వేడుకలు ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి16 మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 287 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ధూప దీప నైవేద్యలతో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు...బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ మహరాజ్ అహింసా వాది అని సేవాలాల్ మహరాజ్ దారిలో యువత నడలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ జగన్ నాయక్, మాజి సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్,గుగులోత్ భగవాన్ దాస్,ఆలోత్ నందరాజ్,వార్డు సభ్యులు భూక్య కిషన్ నాయక్,గుగులోత్ నాగేశ్వరరావు,దేవి మాజి వార్డ్ సభ్యులు హనుమ నాయకులు మత్రియా,లచ్చు,జిత్త, లావుడియా రాంబాబు,భూక్య రాంకిషోర్, కళ్యాణ్,భూక్య మోతిలాల్,బాణోత్ మంగిలాల్ పవన్, సురేశ్, రాజేష్,రాంజీ, వినోద్ నాయక్,ప్రవీణ్, శశిధర్,శ్రీనాద్,సాయి నాథ్,మురళి,వీరు, బాలు చౌహన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గాంధీజీ చూపిన అహింసా మార్గంలో 14 ఏళ్ల పాటు మహోద్యమాన్ని నడిపి దేశంలోని అన్ని పార్టీలను మెప్పించి,ఒప్పించి చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు .ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడమే కాక తొలి ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు.మిషన్ కాకతీయ పథకాన్ని చేపట్టి చెరువులు ,కుంటలను పునరుద్ధరించి భూగర్భ జలాల మట్టాలను పెంచారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మింపజేసి తెలంగాణను ఆకుపచ్చగా, సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి పరిశుభ్రమైన తాగునీరందించారని, రైతుబంధు,రైతుబీమా పథకాలను కేసీఆర్ రూపొందించి విజయవంతంగా అమలు చేసి ఐక్యరాజ్యసమితి (యుఎన్వో),ఎంఎస్ స్వామినాథన్ వంటి సుప్రసిద్ధ శాస్త్రవేత్తల ప్రశంసలు అందుకున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.దళితబంధు ప్రవేశపెట్టి ఏస్సీల జీవితాలలో వెలుగులు నింపారని,ఏస్టీల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచిన బహుజనుల పక్షపాతి కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు.దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పడమే కాక, అధునాతనంగా నిర్మించిన సచివాలయానికి ఆయన పేరు పెట్టి గౌరవించారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.అన్ని వర్గాల వారికి కార్పోరేట్ స్థాయిలో ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యనందించేందుకు పెద్ద సంఖ్యలో గురుకులాలు నెలకొల్పిన వైతాళికులు చంద్రశేఖర రావు అని ఎంపీ రవిచంద్ర వివరించారు.కేసీఆర్ మార్గదర్శనంలో కేటీఆర్ ఐటీ,ఫార్మా రంగాలతో పాటు హైదరాబాద్ నగరాన్ని ప్రగతిపథాన పరుగులు పెట్టించారని, హరీష్ రావు వైద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువ చేశారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు హైదరాబాద్ నుంచి ఐటీ రంగం ఎగుమతులు కేవలం 57 వేల కోట్ల రూపాయలు మాత్రమే గాక,2023-24 నాటికి 2లక్షల72వేల76 కోట్లకు 299% శాతం పెరగడం కేసీఆర్ పాలనాదక్షతకు ప్రబల నిదర్శనమని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు 2019-20లో 34,800 కోట్ల రూపాయలు కాగా,2023-24 నాటికి 36,893 కోట్ల రూపాయలకు చేరుకున్నాయని చెప్పారు.తలసరి ఆదాయం 2014-15లో 1,24,104 రూపాయలు కాగా,2024-25 నాటికి 3,87,000 రూపాయలకు చేరుకోవడం కేసీఆర్ ఘనతే అని ఎంపీ రవిచంద్ర వివరించారు. మహనీయులు భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చూపిన రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో బంగారుమయంగా తీర్చిదిద్దిన కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని ఎంపీ రవిచంద్ర కీర్తించారు.మహనీయులు కేసీఆర్ ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

# మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్

## -వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి



**కల్లూరు, ఫిబ్రవరి 16 (సూర్య న్యూస్) :**
కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ గా ధారావత్ మోహన్, వైస్ చైర్మన్ గా శీలం కోటేశ్వరి లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మేజర్ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులలో ఫిబ్రవరి 11 ఎన్నికలు జరగగా, 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ, 7 స్థానాలు బీఆర్ఎస్ పార్టీ ,1 స్థానం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలుపొందడంతో స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ కల్లూరు మున్సిపాలిటీ హస్తగతం చేసుకుంది.గెలవగానే హైదరాబాద్ కు తరలి వెళ్లి రిసార్ట్ లో మకాం వేసి సోమవారం ఉదయానికి మున్సిపాలిటీకి చేరుకున్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రాజేశ్వరి అధ్యక్షతన 20 మంది మండలి కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార అనంతరం రాజ్యాంగబద్ధంగా ఎన్నుక చేయబడిన కౌన్సిలర్లకు ప్రమాణ పత్రాలను డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రాజేశ్వరి అందజేశారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకకు 12:30 గంటలకు సమయమును ఏర్పాటు చేస్తున్నామని తెలియజేయగా కాంగ్రెస్ పార్టీలోని 13 మంది కౌన్సిలర్లు ఏకాభిప్రాయంతో ఎన్నికల అధికారుల సమక్షంలో కౌంటింగ్ ఏర్పాటు చేయగా చేతులెత్తి వారి మద్దతు తెలపాలని ప్రకటించడంతో చైర్మన్ గా దరావత్ మోహన్ నాయక్ ను సమావేశంలో పాల్గొన్న అందరూ మద్దతు తెలపడంతో చైర్మన్ గా ఆయనను ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ గా శీలం కోటేశ్వరి లను సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా చేతులెత్తి ఆమోదించడంతో అధికారులు వైస్ చైర్మన్ గా కోటీశ్వరీ ని ప్రకటించారు. ఓటింగ్లో సభ్యుల మద్దతు ప్రకటించడంతో ఎన్నిక చేయబడిన చైర్మన్, వైస్ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన ధరావత్ మోహన్ నాయక్ ను చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మండలి కౌన్సిలర్ కాంగ్రెస్ సభ్యులను శాలువలతోను, పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించారు. మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత గొప్ప అవకాశాన్ని నాకు కల్పించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ కు రుణపడి ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలియజేసాడు. ముందస్తుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో పురపాలక సంఘం కార్యాలయం వద్దకు చేరుకొని కల్లూరు సిఐ ముత్తు లింగయ్య ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉదయం నుంచి ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు కేరింతలుతో ఆనంద ఉత్సాహాలతో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.







# వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవాసం....

## 7 ఓట్ల తేడాతో గెలుపు

**వైరా సూర్య ఆర్సి:--**
వైరా మున్సిపాలిటీ చైర్మన్ గా 6వ వార్డు కౌన్సిలర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా 9వ వార్డు కౌన్సిలర్ కట్ల సంతోష్ ఎన్నికయ్యారు. వైరాలోనిమున్సిపాలిటీకార్యాలయం లో ఉన్న సమావేశ మందిరంలో సోమవారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను నిర్వహించారు. ముందుగా ఎన్నికల అధికారి అయిన ఖమ్మం ఆర్డీవో గరిడే నరసింహారావు కౌన్సిలర్లు ఉండ్రు వరలక్ష్మి, కట్ల సంతోష్, కట్టా స్వరూపరాణి, కాపా చంద్రకళ, కిన్నెర కృష్ణ, గోరింట్ల శ్రీదేవి, చింతనప్పు సులోచన, చిలక చిన్న కోటయ్య, తిరుపతి శివకుమారి, దొంతబోయిన వెంకటేశ్వర్లు, దీరావత్ వెంకటేశ్వర్లు, నల్లమోతు శైలజ, నిమ్మతోట శ్రావణి, పణితి సైదులు, బత్తుల సుమతి, బొర్రా ఉమాదేవి, మాదినేని సునీత, మోరు శ్రీకాంత్, రాచబంటి బలరామయ్య, ముళ్ళపాటి విజయలక్ష్మి వరుస క్రమంలో 20 మంది వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు.వైరా మున్సిపాలిటీ చైర్మన్ గా ప్రముఖ గైనకాలజిస్ట్, 6వ వార్డు కౌన్సిలర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ 7 ఓట్ల మెజార్టీ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా కాపా చంద్రకళను 4వ వార్డు కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి ప్రతిపాదించగా, 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి బలపరిచారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా కట్టా స్వరూపరాణిని 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రతిపాదించగా, 11వ వార్డు కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు బలపరిచారు. అనంతరం ముందుగా చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారి నరసింహారావు నిర్వహించారు.అక్షరమాల క్రమంలో నిర్వహించిన ఎన్నికల్లో కట్టా స్వరూపారాణికి 2, 5, 8, 11, 12 వార్డుల బిఆర్ఎస్ కౌన్సిలర్లు తిరుపతి శివకుమారి, కట్టాస్వరూపరాణి, చిలక చిన్న కోటయ్య, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని సునీత తో పాటు 10వ వార్డ్ సిపిఎం కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, 15వ వార్డ్ సిపిఐ కౌన్సిలర్ నల్లమోతు శైలజ చేతులెత్తి ఓట్లు వేశారు. దీంతో స్వరూపారానికి 7 ఓట్లు లభించాయి. అనంతరం చంద్రకళకు 1, 3, 4, 6, 7, 9, 13, 14, 16, 17, 18, 20 వార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, బొర్రా ఉమాదేవి, నిమ్మతోట శ్రావణి, కాపా చంద్రకళ, పణితి సైదులు, కట్ల సంతోష్, ముళ్ళపాటి విజయలక్ష్మి, ధీరావత్ వెంకటేశ్వర్లు, రాచబంటి బలరామయ్య, బత్తుల సుమతి, గోరింట్ల శ్రీదేవి, ఉండ్రు వరలక్ష్మి తో పాటు 19వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ చింతనిపు సులోచన తమ ఓట్లు వేశారు. అదేవిధంగా ఎక్స్ అఫీషియో సభ్యుడిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తన ఓటును చంద్రకళకు వేశారు.దీంతో కట్టా స్వరూపరాణిపై కాపా చంద్రకళ 7 ఓట్ల మెజార్టీతో గెలుపొందిందని ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ నుంచి వైస్ చైర్మన్ అభ్యర్థిగా కట్ల సంతోష్ ను 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి ప్రతిపాదించగా, 16వ వార్డు కౌన్సిలర్ గా రాచ బంటిబలరామయ్య బలపరిచారు. బీఆర్ఎస్ నుంచి వైస్ చైర్మన్ అభ్యర్థిగా కిన్నెర కృష్ణ పేరును 8వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్నకోటయ్య ప్రతిపాదించగా 15 వార్డ్ కౌన్సిలర్ నల్లమోతు శైలజ బలపరిచారు. అయితే వైస్ చైర్మన్ ఎన్నికల్లో కూడా చైర్మన్ ఎన్నిక మాదిరిగానే ఓట్లు రావటంతో కట్ల సంతోష్ 7 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం చైర్మన్ గా కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో గరిడే నరసింహారావు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

# వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఏకలవ్య నగర్ వాసులు



**కల్లూరు ఫిబ్రవరి16(సూర్య న్యూస్)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధి 5వ వార్డ్ కౌన్సిలర్ గా శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి గెలుపొంది సోమవారం వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా 5వ వార్డు పరిధి ఏకలవ్య నగర్ కి చెందిన ప్రముఖులు వైస్ చైర్మన్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టబంతి వెంకయ్య, బాలసాని లక్ష్మణరావు, గంప రవి, పుట్టబంతి వెంకటనారాయణ ,బాలసాని గోపి ,పుట్టబంతి శివరామకృష్ణ, గంప కోటేశ్వరి సిమ్మసత్తి మారే శ్రావ్,పుట్టబంతి హనుమంతరావు తరితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్‌కు సన్మానం

**-కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్**

**-కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ్జా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ ను కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఎన్నికై వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తెల్దారుపల్లి తన ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించి, కేక్ కట్ చేపిచ్చారు . ఈ సందర్భంగా వజ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నాయకుల ప్రలోభాలకు లొంగకుండా అనుక్షణం కష్టపడి గెలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం కాంగ్రెస్ నాయకు లు కొంకా స్వరూప్ చౌదరి, రాయల శ్రీనివాసరావు, కుంకు శ్రీను, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పెద్ది నాగేశ్వరరావు, తోటకూరి నాగేశ్వరరావు,రామారావు, ఇంటూరి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర రావు, జయకర్, దారావత్ శీను, నరసింహారావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

# కువైట్‌లో ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షులు అభిలాష గొడిశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భం గా కేసీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్ర మాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో రక్తదానం నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలిగి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు కేసీఆర్ అందించిన నాయకత్వం చారిత్రాత్మకమని కొనియాడారు. త్వరలోనే మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చూడాలని, రాష్ట్ర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని అధ్యక్షులు అభిలాష తెలిపారు.కేసీఆర్ 72వ పుట్టినరోజు వేడుకలు 72 దేశాలలో నిర్వహించాలనే ఆలోచనతో హిమాన్షు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. మహేష్ బిగాల సూచనల మేరకు ప్రతి సంవత్సరం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఎలా నిర్వహిస్తున్నా మో, అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించామని అధ్యక్షులు అభిలాష వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అభిలాష గొడి శాల, సురేష్ గౌడ్, ప్రమోద్, అయ్యప్ప, జగదీష్, వసంత్, నరేందర్, జమీల్, రవి, నౌషి, రామ్‌చరణ్, హిమాన్ష్, పవన్ పాల్గొన్నారు.

# శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డిమాండ్**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోఖమ్మం నగరంలోని 19 వ డివిజన్ శాంతి నగర్ ప్రభుత్వ స్కూల్ సమీపంలోని అజర్ హైస్కూల్ వద్ద సిసి రోడ్లు,డ్రైనేజీ ల నిర్మాణం కొరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంఖుస్థాపన చేసిన శిలాఫలకం ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండలు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ 23 వ డివిజన్ కార్పొరేటర్ ఆపార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్.మగ్బుల్ సోమవారం ఖమ్మం వన్ టౌన్ సీఐ కరుణాకర్ కు,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శిలాఫలకాన్నీ ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో 19వ వార్డ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర రావు,18వ వార్డ్ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

**-రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు...**

**నిరంతరం పర్యవేక్షణ,-టెలికాన్ఫిరెన్స్ లో పోలీసు అధికారులతో పోలీస్ కమిషనర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. టెలికాన్ఫిరెన్స్ లో పోలీస్ అధికారులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు జిల్లా సరిహద్దు పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాలలో చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. స్థానిక వినియోగానికి, ఇందిరమ్మ ఇళ్లకు తప్పనిసరిగా తెలంగాణ లోని అధికారిక మైనింగ్ నిబంధనలు అనుసరించిన ఇసుకను ఉపయోగించాలని కాంట్రాక్టర్లకు, స్థానికులకు సూచించారు.

# కొలువుదీరిన పురపాలక 'పాలకులు'

**-: నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు , నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబ ద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్ (సీపీఐ), డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలిత (కాంగ్రెస్)లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలకు మంత్రి పొంగులేటి శు భాకాంక్షలు తెలుపుతూ.. వారంతా ప్రజలకు అంద ుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు. పట్టణాల్లోని ప్రతి వార్డు, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కూడిన పూర్తి పాలకవర్గం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులు, డివిజన్లలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# మూడుసార్లు వార్డు మెంబర్‌గా గెలుపొందిన... మాదినేని సునీత

**-హ్యాట్రిక్ విజయం ఆమెపై ప్రశంసల జల్లు**

**వైరాసూర్యాఆర్సీ :---**



వైరా మున్సిపాలిటీ తో పాటు, వైరా మేజర్ గ్రామపంచాయితీలో వరుసగా మూడుసార్లు వేర్వేరు వార్డుల్లో పోటీ చేసి ఓ మహిళ కౌన్సిలర్ గా గెలుపొందింది. ఆమె మూడు ఎన్నికల్లో వరుసగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆమె మాదినేని సునీత. వైరా మేజర్ గ్రామపంచాయితీ గా ఉన్నప్పుడు 6వ వార్డులో సునీత గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ తరపున 2018 మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డు నుంచి విజయ ఢంకా మోగించారు. ప్రస్తుతం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆమె 12వార్డు నుంచి మరోసారి కౌన్సిలర్ గా గెలుపొందారు. ఆమె విజయంలో భర్త మాదినేని ప్రసాద్ కీలకపాత్ర పోషించారు. వైరా మున్సిపాలిటీ చరిత్రలో వరుసగా మూడోసారి విజయం సాధించిన మాదినేని సునీతకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# జె.ఈ.ఈ మెయిన్స్ ఫలితాలలో తొలి అడుగులోనే విజయదుందుభి మ్రోగించిన స్టెమ్‌స్పార్క్ కాలేజ్ విద్యార్థులు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు జె.ఈ.ఈ. మెయిన్స్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభతో అత్యధిక పర్సంటైల్ సాధించి విజయదుంధుభి మ్రోగించారు. స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే జె.ఈ.ఈ. మెయిన్స్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే పవన్‌సాయి వెంకట్ 97.80 పర్సంటైల్‌తో సాధించి విజయఢంకా మ్రోగించడం జరిగింది. 97.80 పర్సంటైల్‌తో పాటు, జ్ఞానశ్రీ (95), నాగ కార్తికేయ (93) తరుణ్‌సాయి (91) పర్సంటైల్‌తో పాటు మరెంతో మంది విద్యార్థులు అత్యధిక పర్సంటైల్స్ సాధించడం జరిగింది.ఈ సందర్భంగా స్టెమ్‌స్పార్క్ కాలేజ్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు అత్యధిక పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు వారి లక్ష్యాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ కాలేజ్ ఒక వారధిగా ఉంటుందని తెలియజేసారు. జె.ఈ.ఈ. మెయిన్స్, అడ్వాన్స్ ఎంసెట్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షలలో విజయాలను సాధించి ఐ.ఐ.టీ., యన్.ఐ.టి ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కాలేజీలలో అత్యధిక సీట్లు సాధించడమే లక్ష్యంగా తక్కువ మంది విద్యార్థులతో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీని సమకూర్చి నిరంతర పర్యవేక్షణతో అత్యద్భుతమైన ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామని తెలియచేసినారు.ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించినారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 17 ఫిబ్రవరి 2026


















# ఆదిలక్ష్మి దండాబత్తుల అనే నేను....

-నాలుగో సారి పదవి స్వీకరణ...
-ప్రజల మధ్యనే ప్రజల తోనే అంటూ ప్రమాణ స్వీకారం...



ప్రజా సమస్యలకు వేదిక నుంచే ప్రజా సమస్యలను నెరవేర్చే బాధ్యత తీసుకున్నట్లుగా సంకేతాన్ని

అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో గెలుపొందిన దండా బత్తుల ఆదిలక్ష్మి అధికారికంగా ప్రమాణ స్వీకారం మున్సిపల్ కార్యాలయంలో చేశారు. వరుసుగా మూడుసార్లు వార్డ్ మెంబర్ గా గెలిచిన ఆదిలక్ష్మి నాలుగో సారీ కౌన్సిలర్ గా గెలిచి నాలుగోసారి దండా బత్తుల ఆదిలక్ష్మి అను నేను అని ప్రమాణస్వీకారం చేస్తూ అందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు నాపై పెట్టిన విశ్వాసం గత 20 సంవత్సరాల నుంచి నెరవేర్చుకుంటూ వచ్చానని నాలుగో సారి కూడా తనను ఎన్నుకున్నందుకు ప్రతి కుటుంబ అభివృద్ధి ప్రతి వీధి అవసరాలు అభివృద్ధి తనపై మరింత అభివృద్ధి భారాన్ని పెంచాయని, తను నువ్వు నమ్మి తన వెంటే సాగిన యువతకు స్త్రీలకు వార్డు అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని 16 వార్డు నా కుటుంబం అని ప్రతి ఒక్కరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి పంపించే విధంగా తన కార్యచరణ ఉంటుందని దండాపతులు ఆదిలక్ష్మి మీడియా సమావేశంలో తెలిపారు.

# పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే ఇల్లందు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

- ఎమ్మెల్యే కోరం కనకయ్య
- కాంగ్రెస్ లో చేరిన 1,22 వార్డుల ఇండిపెండెంట్లు ఎస్ కే సైదానియా, కొర్లపాటి శివ కిరణ్





ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-ఈనెల 11న జరిగిన ఇల్లందు మున్సిపాలటి ఎన్నికల్లో నూతనంగా ఏన్నికైన ఇద్దరు ఇండిపెండెంట్లు ఎస్కే సైదా మియా (1వ వార్డు), కొర్లపాటి శివ కిరణ్ (22వవార్డ్) లు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ లో చేరారు. దీనితో కాంగ్రెస్ కౌన్సిలర్ల సంఖ్య 21కి చేరుకుంది.ఈ మేరకు జేకే కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోరం కనకయ్య వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నంక్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కోరం మాట్లాడుతూ పార్టీ అదిష్టానం ప్రకటించిన అభ్యర్థులకు చైర్మెన్, వైస్ చైర్మన్ పదవులను ఇవ్వడం జరుగుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ అధిష్టాన వర్గం నిర్ణయాన్ని శిరసా వహించాలని కోరారు. మంగళవారం చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఒకటవ వార్డు కౌన్సిలర్ సైదా మియా, 22 వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ కు అభినందనలు తెలిపారు. ఏ రాష్ట్రంలో అమలుపరచని పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో నూతన కౌన్సిలర్లు సైదా మియా, కిరణ్ మిత్ర, అజ్మీరా వంశీ, ఎస్.కె కుష్బూ, చిల్లా విజయభారతి, రాధా కోరి, గోపగాని రాజ్ గౌడ్, రేఖ స్వరూప, గందే పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, రంప రమ్య, ఉపేంద్ర, సోనీ బాయ్ కోరి, ఉలింగ వ జయలక్ష్మి, పెండేల రాజు, మహమ్మద్ జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి శివ కిరణ్, కొండపల్లి సరిత , శనిగరపు శృతి పాల్గొన్నారు.

# అన్నదానం పరమ పవిత్రమైనది

**-ఆరు వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని బొల్లోరిగూడెంలో వెలసిన శ్రీ లలిత కామేశ్వర స్వామి (శివాలయం)ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా సోమవారం మహా అన్న ప్రసాద వితరణ గావించారు. సుమారు ఆరు వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ప్రతి సంవత్సరం ఇదే తరహాలో అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించడం ఆనవాయితీగా వస్తుందని, అన్ని దానాల్లో కెల్ల అన్న దానం పవిత్రమైనదని, శివయ్య, అమ్మవారి ఆశీస్సులతో, భక్తుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం అన్న దానం నిర్వహించడం దేవుని కల్పించిన అద్రుష్టంగా భావిస్తున్నామని ఆలయ ధర్మకర్తలు శివలెంక సుజాత, శివలెంక అశ్వని కుమార్ లు పాల్వంచ ప్రజాలక్ష్యం ప్రతినిధితో తెలియచేసారు. శివరాత్రి అనంతరం మరుసటి రోజు అన్నదానం చేయడం వల్ల మేలు జరుగుతుందని భక్తుల విశ్వాసం.అన్న దానాన్ని ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్,బొల్లోరిగూడెం కార్పోరేటర్ కుమార్తె పావని రెడ్డి,వికాస తరంగణి భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు దేవినేని రోజ రమణి, ప్రముఖ అడ్వకేట్ అనుబ్రోలు రాంప్రసాద్,బ్యాంక్ చారి చేతూల మీదుగా అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. బొల్లోరుగూడెం కార్పోరేటర్ సీరపు సుగుణ రెడ్డి, నాలుగో డివిజన్ కార్పోరేటర్ చెరుకు భాగ్యలక్షీ లు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ అడ్వకెట్ ఐత గంగాధర్ రావు,ఆలయ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు, సంగ్లోత్ రంజిత్, కేశబోయిన కోటేశ్వర్ రావు, కొత్తచెరువు హర్షవర్ధన్,సాయి, ప్రేమ్ కుమార్, ఆనాబత్తుల సురేందర్, రాధా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వార్డు సభ్యులకు రెండు విడతలుగా శిక్షణ

- ఎంపీడీవో ముత్యాలరావు




అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)-మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు రెండు విడతలుగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు. 2018 పంచాయతీరాజ్ నిబంధనల ప్రకారం 24 గ్రామ పంచాయతీలకు ఈ శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు.మొదటి విడత శిక్షణ ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించబడుతోంది. రెండో విడత శిక్షణ 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు మిగిలిన 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూడీసీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేష్, పీఓటిలు, ఇతర సిబ్బంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జూపల్లి అను మేము...

-చైర్మన్ గా జూపల్లి శశికళమ్మ
-వైస్ చైర్మన్ గా జూపల్లి రమేష్ బాబు
-మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం



అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)-అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో అశ్వరావుపేట మున్సిపల్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. 22 మంది కౌన్సిలర్లు అధికారికంగా ఈరోజు ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని అధికారుల మధ్య నిర్వహించారు. అశ్వరావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా 17 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. రెండు వార్డులు బిఆర్ఎస్, రెండు వార్డులు స్వాతంత్ర అభ్యర్థులు, ఒక వార్డు బిజెపి కైవసం చేసుకోగా 22 మంది అభ్యర్థులు అధికారికంగా ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారుల మధ్య ప్రమాణస్వీకారం కార్యక్రమం ముగిసిన తర్వాత చైర్మన్ వైస్ చైర్మన్ అభ్యర్థులను గెలుపొందిన వార్డు సభ్యులు ఎన్నుకున్నారు చైర్మన్గా జూపల్లి శశికళమ్మ, వైస్ చైర్మన్ గా జూపల్లి రమేష్ బాబు ఎన్నిక ఏకగ్రీవం అయింది.జూపల్లి శశికళమ్మ మాట్లాడుతూ అశ్వరావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తను ఎంతో కట్టుబడి ఉన్నామని, తన పైన పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అశ్వరావుపేట అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు అని, ప్రతి వీధి ప్రతి వార్డు పరిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని డ్రైనేజీలు రోడ్లు కొత్తవి నిర్మించే బాధ్యత తనదేనని తెలియజేశారు. జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ అశ్వరావుపేట మున్సిపాలిటీ ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి తన ప్యానల్ను విజయవంతంగా గెలిపించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు అశ్వరావుపేట అభివృద్ధి తన అభివృద్ధి అని, ఊరు మంచి కోసం పనిచేసే తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.



# కొత్తగూడెం కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక

**-మేయర్‌గా మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితా కుమారి ఎన్నిక**

**-వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎన్నికల పరిశీలకులు అమోయ్ కుమార్**








కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించి,ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ 22, కాంగ్రెస్ 22, బీజేపీకి 1, సీపీఎం నుండి ఒకరు, స్వతంత్రులు 6, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు.అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ ను మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్–అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎక్స్–అఫీషియో సభ్యులు నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పొరేషన్ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఐడీఓసి కార్యాలయం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవంతమైన వైద్య శిబిరం




మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు లయన్స్ క్లబ్ , లైన్స్ క్లబ్ మణుగూరు విజన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ మెగా ఆరోగ్య శిబిరానికి ముఖ్యఅతిథిగా సింగరేణి ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాసచారి హాజరై మాట్లాడుతూ మణుగూరు ఏజెన్సీ ప్రాంతంలో లయన్స్ క్లబ్ మణుగూరు వారు పేద ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి రోగ నిర్ధారణ పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ ఆనర్స్ గా సమితి సింగారం సర్పంచ్ మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ వార్డు మెంబర్స్ మానస కృష్ణవేణి లు హాజరయ్యారు.ఈ ఆరోగ్య శిబిరంలో వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చాప్టర్ ప్రెసిడెంటు పిల్లారి శెట్టి హరిబాబు,లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్,జోన్ చైర్ పర్సన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ...ఆరోగ్యమే మహాభాగ్యం అన్న చందంగా.. వ్యాధులపై అవగాహన కలిగితే ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అన్నట్టుగా వ్యాధులను నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజెస్లో భాగంగా క్యాన్సర్ నిర్ధారణ,ఆర్థోపెడిక్, కార్డియాలజీ గైనకాలజీ, జనరల్ మెడిసిన్ విభాగంలో అపోలో హైదరాబాద్ డాక్టర్ల బృందంచే వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను అందజేశారు.ఈ ఆరోగ్య శిబిరంలో షుగర్ నిర్ధారణ బీపీ నిర్ధారణ తదితర టెస్టులను చేపించామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్, లైన్స్ క్లబ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ సురేష్,లైన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, పి కృష్ణ, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ కముజు చంద్రమోహన్, గాజుల రమేష్ కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల పూర్ణచంద్రరావు, కృష్ణమోహన్, చింతపల్లి రాంబాబు, కత్తి రాము యాదగిరి, వి నాగేశ్వరరావు, దోసపాటి నాగేశ్వరరావు, లయన్ లేడీస్ భానుమతి నాగదేవి,వాణి,మెడికల్ అసోసియేషన్ నుండి బి సత్యనారాయణ, ఆర్ వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి, వై సురేష్, ప్రసాద్, వేణు, రాధా శ్యామ్ గుప్తా లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రోగులకు భోజన సదుపాయం కల్పించారు. 460 మంది రోగులు హాజరుకాగా. 150 మంది రోగులకు టు డి ఎకో పరీక్షలు నిర్వహించారు.

# ఖేలో ఇండియాకు గుండాల క్రీడాకారులు ఎంపిక



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 23న రాజస్థాన్ లో జరగనున్న ఖేలో ఇండియా ట్రైబల్ మీట్ ఫుట్ బాల్ క్రీడలకు గుండాల మండలంకు చెందిన నలుగురు యువకులు ఎంపికయ్యారు. ఈనెల 7,8 తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఫుట్ బాల్ క్రీడలో సాయనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వాగబోయిన వంశీ, సాయినపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు తాటి మోహన్, పోలేబోయిన హర్షిత్, చింతలపాడు గ్రామానికి చెందిన ఊకె శ్రావణ్ కుమార్‌లు ప్రతిభ కనపర్చి తెలంగాణ రాష్ట్రం తరఫున ఆడనున్నారు.ఈ నెల 23 నుండి 27 తేదీ ఐదు రోజులపాటు జరగనున్న క్రీడలలో తెలంగాణ జట్టు తరపున ఆడనున్నారు. తెలంగాణ, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ ఈ నాలుగు జట్ల మధ్య జరగనున్న ఫుట్ బాల్ పోటీల్లో గెలుపొంది తెలంగాణ కే కాకుండా మారుమూల గుండాల మండలం పేరు ప్రఖ్యాతలు నిలబెడతామని ఈ నలుగురు క్రీడాకారులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

# పంచాయతీలో పలు సమస్యలపై సర్పంచ్ సంధ్య సమగ్ర పరిశీలన

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యలపై సర్పంచ్ సంధ్య సమగ్రంగా పరిశీలించారు. రానున్న వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సమృద్ధిగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా వైకుంఠధామంలో పైప్‌లైన్ ఏర్పాట్లను, నీటి సరఫరా అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో గేట్ వాల్స్ వద్ద ఏర్పాటు చేసిన పైప్‌లైన్ వ్యవస్థను కూడా పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. శీతలశవపేటిక కోసం ఏర్పాటు చేసిన ఫ్రంట్ డోర్ ని పరిశీలించి, అక్కడి సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు.గ్రామంలోని ప్రాథమిక అంగన్‌వాడి పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ఆరా తీశారు. చిన్నారులకు అందుతున్న సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు. గ్రామంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన ట్రేవీల్స్ సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారాలు చూపాలని స్థానిక కార్యదర్శి ప్రవీణ్‌కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# వర్కర్స్ యునీయన్ వ్యవస్థాపకుడు దేవూరి శేషగిరిరావు78 వ వర్ధంతి



ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఇల్లందు బ్రాంచి ఆద్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ వ్యవస్థాపకుడు అమరజీవి దేవూరి శేషగిరిరావు78 వ వర్ధంతి యునీయన్ కార్యాలయం విఠల్ రావు భవన్ నందు ఘనంగా నిర్వహించారు .తొలుత శేషగిరిరావు చిత్రపటానికి వర్కర్స్ యునీయన్ కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారామ్పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి గని కార్మికోద్యమ నేత దేవూరి శేషగిరిరావు కార్మికోద్యమ చరిత్రలో చిరస్మరనీయుడుఅని, 1939 లో శేషగిరిరావు కొత్తగూడెం చేరుకొని బాబుక్యాంపులో వారి అన్నగారు సుబ్రమణ్యం ఇంట్లో వుండి సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయంలో ఫేమాస్టర్ వారి డిపార్ట్మెంట్లో అకౌంటెంట్ గా పనిలో చేరారు. తెల్లదొరల దౌర్జన్యం ఒకవైపు నైజం మూకల కార్మిక వర్గానికి అండగా 1942లో ఎఐటియుసి కి అనుబంధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ను స్థాపించిన మహనీయులు శేషగిరిరావు.భూగర్భ గనుల్లో పనిచేసే మహీళా కార్మికులను ఉపరితలంలో విధులు కల్పించే వరకు వారి అండగా పోరాటాలు సాగించి సఫలీకృతం అయినారు. మగ్దూంమొహీనుద్దిన్, సర్వదేపట్లరామానాదం, నలమల గిరిప్రసాద్, రాజ్ బహదూర్ గౌర్ ,మనుబొతుల కొమరయ్య లాంటి వరితొ సాయుధ పోరాటం కొనసాగించిన గెరిల్లా పోరాట యోధుడు అని కొనియాడారు. ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించి కార్మిక వర్గానికి అండగా నిలబడినాడె మనం వారికిచ్చే ఘనమైన నివాళులు అని వారు అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలోబ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ,ఎఐటియుసి అద్యక్షులు జంగంపల్లి మోజేస్, ఫిట్ కార్యదర్శులు దాట్ల వేంకటేశ్వర్లు, చాంద్ పాష, సైయద్ అజీజ్ ,ఎస్ రవి, భాస్కర్, బంటు యాదగిరి, నెల్లి కొమరయ్య ,కలవల రాజారామ్ ,ఎస్డి రబ్బానీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# 18 కౌన్సిలర్‌గా కాంగ్రెస్ అభ్యర్థి తిరుమలశెట్టి వెంకన్న ప్రమాణ స్వీకారం




**అశ్వారావుపేట ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన తిరుమలశెట్టి వెంకన్న ఘన విజయం సాధించారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థులపై 325 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి కౌన్సిలర్గా ఎన్నికయ్యారు.ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

-అధికారుల పర్యవేక్షణలో ప్రమాణ స్వీకారోత్సవం

జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ దినేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. అశ్వారావుపేట మున్సిపల్ చైర్మన్ ఎన్నికల అధికారి, భూ పరిపాలన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జే. కార్తీక్ పర్యవేక్షణలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. నిబంధనల ప్రకారం ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో అధికారులు ప్రమాణం చేయించారు.

-వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటానని వెల్లడి

ప్రమాణ స్వీకారం అనంతరం తిరుమలశెట్టి వెంకన్న మాట్లాడుతూ తన విజయం 18వ వార్డు ప్రజల విజయమని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఓటర్లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ఆయన



కృతజ్ఞతలు తెలిపారు. వార్డులోని డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీరు వంటి ప్రధాన సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# జాతరకు నిరంతరం విద్యుత్ సరఫరా..

## -జిల్లా సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ - జి మహేందర్...

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో శివరాత్రి జాతరకు ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిరంతరం విద్యుత్ సరఫరా అందించామని సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ జి మహేందర్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని ఆదివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ కుటుంబ సమేతంగా సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, చైర్మన్ మల్లెల నరసింహారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకున్న



అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు కప్పి తీర్థ ప్రసాదాలు అందజేసి అర్చకులు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని దేవాలయాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసామని, జాతర సందర్భంగా ముందస్తుగా లోడ్ అంచినా అనుగుణంగా ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచామని, గాలులకి చెట్టుకొమ్మలు తగలకుండా ముందుగా కత్తిరించామని లైన్ల మధ్యలో తీగల వేలాడకుండా స్పెసర్స్, అమర్చామని, 24 /7 విద్యుత్ శాఖ సిబ్బంది పర్యవేక్షణ చేసేలా అదనపు సిబ్బందిని నియమించామని, డివిజన్- మండల విద్యుత్ శాఖ అధికారులు నేరుగా జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారన్నారు. జిల్లాలో విద్యుత్ శాఖ నిర్వహణతోనే మహాశివరాత్రి జాతర్లలు విజయవంతం చేశామన్నారు. ఆయన వెంట డివిజనల్ ఇంజనీర్ రంగస్వామి, సబ్ ఇంజనీర్లు కిషన్, నితిన్, సాయి తరుణ్, లైన్ ఇన్స్పెక్టర్ ముక్తేశ్వరావు లైన్మెన్ రమేష్, జూనియర్ లైన్మెన్ సంజీవ్, రాజ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని వాగోడ్డు తండా, మది రాల తండా అంగన్ వాడి కేంద్రాలలోటేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించినట్లు సోమవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ తెలిపారు. సీమంతాలు, అక్షరాభ్యాసాలు నిర్వహించి, అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గోలియ తండ సర్పంచ్ లకావత్ నాకా, బద్దు తండా సర్పంచ్ బానోత్ నరేష్, సెక్టర్ సూపర్ వైజర్ కె.అనురాధ, ఉపసర్పంచ్ రజిత, వార్డు సభ్యులు బుజ్జి, నరేష్, సెక్రటరీ ప్రశాంత్, ఆశ కార్యకర్త. లక్ష్మి, టీచర్స్ పద్మ, భూక్య జ్యోతి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

**-బిఆర్ఎస్ శ్రేణులు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరిన లకావత్ గిరిబాబు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్)జన్మదిన వేడుకలను మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గం నాయకులు గిరిబాబు కోరారు.కెసిఆర్ జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టినరోజు వేడుకల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు ఎంపీటీసీలు ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని గిరిబాబు కోరారు.

# దమ్మపేటలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం..

**- అధిక సంఖ్యలో తిలకించిన భక్తులు..**

దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) - మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక జగదాంబ విశ్వేశ్వర సమేత ఆలయంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా తిలకించారు.ఈ క్రమంలోనే మహా రుద్రాభిషేకం కార్యక్రమం జరిపించి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ దిశలోనే కళ్యాణాన్ని చిన్నశెట్టి శశి దంపతులు బుర్రి సుబ్బారావు దంపతులు తదితర మూడు జంటలు పిట్లపై కూర్చొని స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం సోమవారం జరిగిన మహా అన్నదానం కార్యక్రమంలో 3000 వెల మంది భక్తులు పాల్గొని అన్నప్రసా దాములను స్వీకరించారు.



# కలిసి కట్టుగా ముందుకు సాగుతాం

-కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయం
-నూతన పాలక వర్గానికి అభినందనలు
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కార్పోరేషన్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు తెలిపారు. కార్పోరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎకగ్రీవ ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాత నగర్లోని కొంత ప్రాంతం కలుపుకుని కార్పోరేషన్గా ఏర్పడిందని, ఆ కార్పోరేషన్కు ఈనెల 11న ఎన్నికలు జరగగా, 13న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయని చెప్పారు. చిన్నచిన్న బేదాభిప్రాయాల కారణంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు విడివిడిగా స్నేహపూర్వక పోటీలో భాగంగా ఎన్నికల్లోకి వెల్లినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సిపిఐ 22 డివిజన్ల వ్యాప్తంగా విజయం సాధిచడంతో పాటు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపిన స్వతంత్ర కార్పోరేటర్తో కలిసి మొత్తం 23 సీట్లు సాధించామన్నారు. సిపిఐకి చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యూటీ మేయర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పోరేషన్ ఎంతో అభివృద్ధి చెందనుందని హైదరాబాద్ తర్వాత అంతటి విశిష్టత ఇక్కడ ఉందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి మరింతగా జరుగుతుందని, పెద్దపెద్ద కంపెనీలు ఇక్కడికి రావడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయని, త్వరలో విమానాశ్రయంతో పాటు, పెద్దపెద్ద పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. రాగద్వేషాలకు, పార్టీలు, వ్యక్తులు, శక్తులకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధికి పాటుపడతామని, సానుకూల దృక్పదంతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన పాలక మండలికి, మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు తెలిపారు. సుపరిపాలన దిశగా ముందుకు సాగాలని, కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకుని చక్కటి పాలనను ప్రజలకు అందించాలని కూనంనేని సూచించారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి

- బిఆర్ఎస్ కార్పొరేటర్లకు ఎంపీ రవిచంద్ర పిలుపు
- మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్
- తెలంగాణ తల్లికి నివాళులు అర్పించిన కార్పొరేటర్లు





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– బీఆర్ఎస్ కార్పొరేటర్లు కొత్తగూడెం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని.. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ మీద అభిమానంతో మీపై విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా విశ్వాసాన్ని చూరాగొనాలని సూచించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులతో కలిసి ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం కార్పొరేషన్ లో కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ కార్పొరేటర్లతో స్థానిక తెలంగాణ భవన్ లో సమావేశమయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లతో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బిఆర్ఎస్ పక్షాన ఎన్నికైన కార్పొరేటర్లు దూరంగా ఉన్నారు. తదనంతరం జరిగిన మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమాన్ని కూడా పార్టీ నిర్ణయం మేరకు కార్పొరేటర్లు బహిష్కరించారు. తొలుత బిఆర్ఎస్ కార్పొరేటర్లు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్లతో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కార్పొరేషన్ లో అధికార పక్షం చేసే తప్పులను, గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని ఎండగడుతూ నిలదీయాలని పిలుపు నిచ్చారు. అవసరమైతే ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఇతర బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆత్మ లింగేశ్వర ఆలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం.



**–వేలాది మంది భక్తుల శివనామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణాలు.**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పట్టణ పరిధిలోని చింతలచెరువుగట్టు వద్ద కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఆత్మలింగేశ్వర ఆలయంలో శివరాత్రి మహా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి వాసాలతో పాటు ఆలయంలో వేలాది మంది భక్తులు ఉదయం జరిగిన అన్నదాన కార్యక్రమాలను విజయవంతం చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలో బొల్లూరులోని లలిత కామేశ్వర స్వామి వారి ఆలయం, కొండపై ఉన్న గంగా శివాలయం, గట్టాయిగూడెం లోని శివాలయంలో అర్ధరాత్రి వరకు పూజలు, కళ్యాణోత్సవాలు జరిగాయి. ఆలయాలలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# భద్రాద్రి కొత్తగూడెంలో “కోనేరు చిన్ని” హవా..

## – 8 వ డివిజన్ కార్పొరేటర్ లలిత కుమారికి దక్కిన డిప్యూటీ మేయర్ పీఠం



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కోనేరు సత్యనారాయణ ( చిన్ని) ప్రభావం స్పష్టంగా కనిపించింది. మొత్తం 60 డివిజన్లలో 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోనేరు చిన్ని వారి అనుచరులకు కేటాయించడంలో కీలక పాత్ర పోషించారు. అందులో 10 స్థానాల్లో అత్యధిక మెజారిటీతో విజయాన్ని సాధింపజేసి తన రాజకీయ దక్షతను చాటుకున్నారు.ప్రత్యేకంగా 8వ డివిజన్లో బీఆర్ఎస్కు అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిలను ఒప్పించి, కాంగ్రెస్ అభ్యర్థిగా సిరిపురపు లలిత కుమారికి బి–ఫారం ఇప్పించడంలో కీలకంగా వ్యవహరించారు. గెలుపు బాధ్యతలను స్వయంగా తీసుకుని విజయాన్ని అందించారు.ఈ విజయంతో కొత్తగూడెం కార్పొరేషన్ తొలి డిప్యూటీ మేయర్గా బాధ్యతలు స్వీకరించడం కోనేరు చిన్ని రాజకీయ ప్రస్థానంలో మరో ముఖ్య ఘట్టంగా నిలిచింది.

## కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకన్న బాబు

అశ్వారావుపేట,సూర్య (మేజర్ న్యూస్)–అశ్వారావుపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లి రవి కిరణ్, భూక్యా ఉదయ జ్యోతికి బీఆర్ఎస్ అశ్వారావుపేట మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా విజయం సాధించి, కౌన్సిలర్లుగా బాధ్యతలు చేపట్టిన వీరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వెంకన్న బాబు మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డుల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన కౌన్సిలర్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కూరగాయల వ్యాపారుల దోపిడీ అరికట్టాలి

-పాట కొట్టు పేరుతో ఘరానా మోసం
-వ్యాపారుల సిండికేట్ చర్యలు తీసుకోవాలి
-సామాన్య ప్రజలను దోచుకుంటున్నారు
-అధిక ధరలను నియంత్రించి, చర్యలు చేపట్టాలి
-సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయ దుకాణాల వ్యాపారులు సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు.



కూరగాయ దుకాణాలలో వ్యాపారుల దోపిడీని అరికట్టి, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచాలని, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో కొందరు దుకాణదారులు, కూరగాయల వ్యాపారస్తులు అధిక ధరలతో ప్రతివారం పాట కొట్టు పేరుతో అధికరేట్లకు కూరగాయలను వికరిస్తున్నారని, ప్రజలను అడ్డంగా దోచుకుని..నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దుకాణదారులు ఇష్టా రాజ్యాంగశీగా అధిక రేట్లతో సామాన్య ప్రజల ను మోసంచేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భాలలో కూరగాయల మార్కెట్ లో అధిక ధరలతో ఇష్టం వచ్చి నట్లు రేట్లు పెంచుతూ, ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, సంబంధిత శాఖల అధికారులు ఈ దోపిడిని అరికట్టడంలో విఫల మయ్యారని విమర్శించారు. ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన చర్యలు తీసుకుంటామంటూ.. ఒక్కసారి కూడా షాప్ లను తనిఖీ చేయకుండా వారు అందించే ముడుపుల మత్తులో జోగుతున్నారని, ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు వ్యాపారస్తుల ఆర్థిక దోపిడీ ని నిలువరించాలని, ధరల నియంత్రణ చట్టం అమలుపరచాలని, వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచాలని, డిమాండ్ చేశారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో హైకోర్టును ఆశ్రయించి ,ప్రజాప్రయోజనాల కోసం వ్యాజ్యం దాఖలు చేస్తానని పేర్కొన్నారు.

## కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకన్న బాబు



అశ్వారావుపేట,సూర్య (మేజర్ న్యూస్)–అశ్వారావుపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లి రవి కిరణ్, భూక్యా ఉదయ జ్యోతికి బీఆర్ఎస్ అశ్వారావుపేట మండల అధ్యక్షులు జూజ్జూరి వెంకన్న బాబు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా విజయం సాధించి, కౌన్సిలర్లుగా బాధ్యతలు చేపట్టిన వీరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వెంకన్న బాబు మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డుల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నూతన కౌన్సిలర్లకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలపై ఐటిడిఏ పిఓ సూచనలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని సబ్జెక్టులు పిల్లలు ఎటువంటి భయాందోళనలో పెట్టుకోకుండా పరీక్షలు రాసేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం కొత్తగూడెంలోని పీఎంహెచ్ మరియు పాల్వంచలోని ఏ జి హెచ్ ఎస్, రామవరం లోని పాలిటెక్నిక్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున ఉదయము సాయంత్రం స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, పరీక్షలు అయిపోయే వరకు విద్యార్థినీ విద్యార్థులను ఎవరిని ఇండ్లకు పంపకూడదని, డ్రాప్ అవుట్ పిల్లలు ఎవరైనా ఉంటే వెంటనే వారిని పాఠశాలలకు తీసుకొని రావాలని అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పిల్లలు ఎక్కువ శాతం తెలుగు సబ్జెక్టులలో ఫెయిలవుతున్నారని సంబంధిత సబ్జెక్టు టీచర్లు తెలుగు సబ్జెక్ట్



చదవడంలో ఎవరైనా వెనుకబడి ఉంటే వారిపై దృష్టి సారించాలని, పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి మనసులో భయాలు పెట్టుకోకుండా బాగా చదువుకొని పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో పాస్ కావాలని, అనంతరం పరిసరాలు మరియు స్టోర్ రూమ్ పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం సమయానుకూలంగా అల్పాహారంతో మొదలుకొని రాత్రి డిన్నర్ వరకు అందజేయాలని, స్టడీ అవర్స్ నిర్వహణలో ఉపాధ్యాయులు అలసత్వం వహించకూడదని, సంబంధిత హెచ్ఎం ప్రతిరోజు పిల్లలు చదువుతున్న సబ్జెక్టులను పరిశీలించాలని అన్నారు. రామవరం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను కలిసి భవిష్యత్తులో ఏం కావాలని అనుకోని కోరి తీసుకున్న సబ్జెక్టులను బాగా ప్రాక్టికల్ చేసి అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదన్నారు. అనంతరం విద్యార్థినీలు ఆడుతున్న చెస్ గేమ్ ను పరిశీలించి చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో ఆడుకొని నైపుణ్యాలు సాధించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏ టి డి ఓ చంద్రమోహన్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన నూతన కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం కార్పొరేషన్ లో 36వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రమాణ స్వీకారం అనంతరం పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు డివిజన్‌లో పర్యటించి ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గుర్రం వెంకట రత్నం, అమీరుద్దీన్, పట్టా వీరకుమార్, టీడీపీ నాయకులు వీరమాచినేని నరేష్, చంద్ర వీరయ్య, బండి రఘు, యూత్ నాయకులు రేగులగడ్డ రాము, గడ్డం వంశీ, పట్టా పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ఎవరో...

- ఇంకా వీడని సస్పెన్స్
- రంగంలో ముగ్గురు మహిళా కౌన్సిలర్లు
- ఎటు తేల్చలేకపోతున్న కాంగ్రెస్ అధిష్టానం









ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వచ్చి 4రోజులు గడిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చైర్మన్ పేరును ఇంకా బయట పెట్టలేక లేకపోతున్నారు. వాస్తవానికి సోమవారం గెలిచిన కౌన్సిలర్లు అందరూ ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. అటు తరువాత మధ్యాహ్నం ఒకటిన్నర వరకు కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ సమావేశ మందిరానికి రాలేదు. దీంతో అధికారులు మంగళవారానికి వాయిదా వేశారు. అయినా కూడా ఇంతవరకు చైర్మన్ ఎవరన్నది కాంగ్రెస్ అధిష్టానం తేల్చలేకపోతున్నది . అయితే ఈ పదవి కోసం ముగ్గురు కౌన్సిలర్లు పోటా పోటీ లో ఉండటంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎటు తేల్చలేక పార్టీ అధిష్టానానికి వదిలేసారని, బహుశా మంగళవారం ఉదయం చైర్మన్ పదవి ఎవరికన్నది తేల్చ వచ్చునని కార్యకర్తలు భావిస్తున్నారు. 23వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలిచిన కొండపల్లి సరిత ను చైర్మన్ గా చేయవచ్చునని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తప్పితే రెండవ వార్డ్ కౌన్సిలర్ కిరణ్ మిత్రులను లేదా ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ రేఖ స్వరూప పేరును ఖరారు చేయవచ్చునని తెలుస్తుంది. గెలిచిన 19మంది కౌన్సిలర్లను గురువారం ఉదయం క్యాంపుకు తరలించిన విషయం అందరికీ తెలుసు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు మడుగు సాంబమూర్తి కూతురు సాయి సుధారాణి నీ చైర్మన్గా చేయాలని ముందు నుండే అనుకున్నారు. కానీ ఆమె గెలవకపోవడంతో చైర్మన్ సీటు ఎవరికి ఇవ్వాలో పార్టీ అధిష్టానం ఆలోచనలో పడింది.

# పెన్షన్ పీఎఫ్ క్లెయిమ్ దాఖలు చేయు విధానం మీద ట్రైపార్టైట్ ప్రయాస్ మీటింగ్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగుల పెన్షన్, పిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఏరియా జిఎం అధ్యక్షతన సీఎంపిఎఫ్ వారి ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం పెన్షన్ మరియు పీఎఫ్ క్లెయిమ్ లను తప్పులు లేకుండా దాఖలు చేసే విధానం పైన ట్రైపార్టైట్ ప్రయాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం శాలెంరాజు, సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ కే. వంశీధర్ని, ఏం కనకమ్మ ని పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా కమిషనర్ సీఎంపిఎఫ్ మాట్లాడుతూ పెన్షన్, పీఎఫ్ క్లెయిమ్ చేసునపుడు తప్పులు లేకుండా ఆన్లైన్ లో దాఖలు చేయటం వలన కలిగే ప్రయోజనాలను, క్లెయిమ్ రిటర్న్ చేయడం వలన జరిగే జాప్యాన్ని తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగుల పీఎఫ్, పెన్షన్ ని త్వరితగతిన సెటిల్ చేయవచ్చని అధికారులకు, సిబ్బందికి తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియాలో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సీఎంపిఎఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ చేసే సంబంధిత సిబ్బందితో ప్రాయాస్ కార్యక్రమం ద్వారా సి–కేర్ పోర్టల్లో క్లైమ్ సెటిల్మెంట్కు సంబంధించి వివిధ విషయాలను క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. సీఎంపిఎఫ్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ కొరకు సి–కేర్ పోర్టల్లో దాఖలు చేస్తున్నప్పుడు ఉత్పన్నమవుతున్న సమస్యలను ఈ కార్యక్రమంలో వివరించి సరిచేసుకునే విధానాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఎంపిఎఫ్ కమిషనర్స్ మాట్లాడుతూ ప్రాయాస్ మీటింగ్ రెగ్యులర్ గా సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సంబంధిత సిబ్బందితో క్లెయిమ్స్ సెటిల్మెంట్ లను త్వరితగతిన పూర్తిచేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు అలాగే సీఎంపిఎఫ్ క్లెయిమ్ త్వరితగతిన సీ–కేర్ పోర్టల్ ద్వారా జీరో పెండెన్సీ తో సిఎంపీఎఫ్ క్లెయిమ్స్ ను సెటిల్మెంట్ చేస్తున్న కొత్తగూడెం ఏరియా మేనేజ్మెంట్ ను అభినందించారు. సీ–కేర్ పోర్టల్ ద్వారా ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన మాజీ ఉద్యోగుల అప్లికేషన్లను తీసుకొని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పెన్షన్ అదాలత్ నిర్వహిస్తామని మాజీ ఉద్యోగులు హాజరై తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ కమిషనర్స్ కే. వంశీధర్, ఎం. కనకమ్మ, అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి, కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం( ఫైనాన్స్) ఈ. భీబస్తా, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా రక్షణాధికారి వెంకటేశ్వరరావు, సీనియర్ పిఓ ఎం. మురళి, ఆర్. సి. హెచ్. పి ఇంచార్జ్ అజ్మీరా శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ అండ్ డిపార్ట్మెంట్ లోని సంబంధిత పెన్షన్ సెటిల్మెంట్ సిబ్బంది, మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం న్యాయవాదుల విధుల బహిష్కరణ..



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– హైదరాబాద్ లో అత్తపూర్ న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు నిరసనగా ఫేడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరణ చేశారు. అనంతరం ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కోర్టు గేట్ బయట ప్లకార్డ్ లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ కు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వలను గోపి కృష్ణ డిమాండ్ చేశారు. న్యాయవాదులకు సంరక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఫేడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లను జనపరెడ్డి గోపి కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హన్మంతరావు, చిరంజీవి రావు, పి. నాగేశ్వరరావు, కే.పుల్లయ్య, మన్మోహన్, యెర్రాపాటి కృష్ణ, శ్రీధర్, మహమ్మద్ సాదిక్ పాషా, మారపాక రమేష్, మహేష్, చిన్ని కృష్ణ, విజయ్, రమేష్, ఏర్ర శ్రీను, మధన్ మోహన్, కేపి, తదితరులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ కనుకుంట్ల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన కనుకుంట్ల శ్రీనివాస్ సోమవారం కార్పొరేటర్గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనను కలిసిన కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. డివిజన్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

